RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 65 శనివారం 18 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

# నేడే బీసీ బంద్



**తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక సూచనలు**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక**


**పోలీసు సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశం**

**బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచన**

బీసీ సంఘాలు రేపు తలపెట్టిన బీసీ బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. 42 శాతం - మిగతా 2 లో

## గ్లోబల్ కంపెనీలకు
# కేరాఫ్ హైదరాబాద్

- వెల్లడించిన ఎక్స్‌ఫీనో నివేదిక
- రాజధానిలో 10 రోజులకు ఒక కొత్త జీసీసీ ఏర్పాటు
- ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 3,200 జీసీసీలోల 1700 కేంద్రాలు భారత్‌లోనే
- గత మూడేళ్లలో దేశంలో ఏర్పాటైన జీసీసీల్లో 40% హైదరాబాద్‌లోనే
- అమెరికా కంపెనీలు అధికంగా హైదరాబాద్‌లో తమ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి
- మౌలిక సదుపాయాలకు తోడు తెలంగాణ ప్రభుత్వ మద్దతు కూడా ఇందుకు ఉపకరిస్తోంది



దేశంలో ఐటి రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. అవకాశం అందిపుచ్చుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా అడుగేస్తున్నాయి. రాజధానితో పాటు ప్రముఖ నగరాల్లో మల్టీ నేషనల్ కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో పోటాపోటీగా ఉన్నాయి. హైదరాబాద్ ఐటీ హబ్‌గా ఉండగా రాష్ట్రానికి మరిన్ని అంతర్జాతీయ కంపెనీలను అకర్షించే పనిలో తెలంగాణ రాష్ట్రం పడింది. ఇదే విషయాన్ని మానవ వనరుల సేవల సంస్థ ఎక్స్‌ఫీనో నివేదిక కూడా వెల్లడించింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఆకర్షించడంలో భాగ్యనగరం అగ్రగామిగా ఉందని తెలిపింది.

- మిగతా 2 లో

## మద్యం టెండర్లకు
# భారీగా తగ్గిన డిమాండ్




**దరఖాస్తుల కోసం అధికారుల పాట్లు!**

**తెలంగాణలో మద్యం టెండర్లకు అనూహ్యంగా తగ్గిన స్పందన**


**నేటితో గడువు ముగింపు.. ఇప్పటివరకూ కేవలం 25 వేల దరఖాస్తులు**

**గతేడాది 1.31 లక్షల దరఖాస్తులతో పోలిస్తే ఈసారి తీవ్ర నిరాశ**

**దరఖాస్తు చేయాలంటూ పాత లైసెన్సుదారులకు అధికారుల సందేశాలు**

**వ్యాపారులు సిండికేట్‌గా మారడం వల్లే ఈ పరిస్థితని ఆరోపణలు**

## ఉపరాష్ట్రపతి ఇంటికి
# బాంబు బెదిరింపు



**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు**

**చెన్నైలోని మైలాపూర్ ఇంటిని టార్గెట్ చేస్తూ ఈమెయిల్**

**ఏడాది క్రితమే ఆ ఇంటిని ఖాళీ చేసిన ఉపరాష్ట్రపతి**

**బెదిరింపు ఉత్తిదేనని నిర్ధారించిన చెన్నై పోలీసులు**

**ఈమెయిల్ పంపిన వారి కోసం అధికారుల గాలింపు**

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం శుక్రవారం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్ హెచ్చరికతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అయితే, క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం ఈ బెదిరింపు కేవలం ఉత్తిదేనని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.వివరాల్లోకి వెళితే... చెన్నైలోని ఎస్టేట్ పోలీస్ స్టేషన్‌కు ఈ రోజు ఒక ఈమెయిల్ వచ్చింది. నగరంలోని మైలాపూర్ ప్రాంతంలో ఉన్న ఉపరాష్ట్రపతి నివాసంలో బాంబు పెట్టినట్లు ఆ మెయిల్‌లో ఉంది. ఈ హెచ్చరికను ఉన్నతాధికారులు అత్యంత తీవ్రంగా పరిగణించారు. వెంటనే సీనియర్ పోలీసు అధికారులు, బాంబ్ డిటెక్షన్ నిపుణులు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటాహుటిన రంగంలోకి దిగారు.అయితే,

- మిగతా 2 లో

## మావోయిస్టు ఉద్యమ చరిత్రలో
# మరో అతిపెద్ద లొంగుబాటు

- జనజీవన స్రవంతిలోకి ఆశన్న
- ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 208 మంది మావోయిస్టులు
- బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో లొంగిపోయిన మావోయిస్టులు
- లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రూపేశ్ అలియాస్ ఆశన్న
- మావోయిస్టు ఉద్యమానికి తగిలిన అతిపెద్ద ఎదురుదెబ్బ
- ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం విజయవంతం
- రెండు రోజుల్లోనే 258 మంది మావోల లొంగుబాటు



మావోయిస్టు అగ్రనేత, కేంద్రకమిటీ సభ్యుడు ఆశన్న అలియాస్ రూపేశ్ సహా 208 మంది నక్సలైట్లు లొంగిపోయారు. బస్తర్ జిల్లాలోని జగ్‌దల్‌పూర్‌లో నిర్వహించిన నక్సలైట్ల లొంగుబాటు కార్యక్రమంలో వారంతా జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మావోయిస్టు చరిత్రలోనే ఇది అతిపెద్ద లొంగుబాటుగా నిలిచింది. లొంగిపోయిన తర్వాత మొత్తం 153 ఆయుధాలు అప్పగించినట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది.వాటిలో 19 ఏకే-47లు, పదిహేడు, ఇరవైమూడు ఇన్సాస్ రైఫిళ్లతో పాటు ముప్పై ఆరు 303-రైఫిళ్లు, 41 బోర్ గన్లు, పదకొండు బీజీఎల్ లాంచర్లు, ఒక పిస్టల్ ఉన్నాయి. రెండ్రోజుల క్రితం మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి 60 మంది అనుచర నక్సలైట్లతో కలిసి మహారాష్ట్రలోని గడ్చిరోలీలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఎదుట ప్రధాన స్రవంతిలో కలిసిపోయారు. ఈ నేపథ్యంలో తాము కూడా లొంగిపోతున్నట్లు ఆశన్న ప్రకటించారు. ప్రస్తుతం జనజీవన - మిగతా 2 లో

## టీటీడీ ఈవోపై
# హైకోర్టు సీరియస్




- పరకామణి చోరీ కేసు
- తిరుమల పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణ
- కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ఈవోపై ఆగ్రహం
- ఈ నెల 27న వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఈవోకు ఆదేశం

తిరుమల పరకామణిలో జరిగిన భారీ చోరీ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) వ్యక్తిగతంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది.శుక్రవారం ఈ కేసు విచారణ సందర్భంగా, టీటీడీ అధికారుల తీరుపై న్యాయమూర్తి అసహనం ప్రదర్శించారు. కౌంటర్ దాఖలు చేయడంలో జాప్యంపై ప్రశ్నించారు. ఈ నెల 27న జరిగే తదుపరి విచారణకు ఈవో కచ్చితంగా హాజరుకావాలని, లేనిపక్షంలో రూ. 20 వేల జరిమానా విధించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని టీటీడీ తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు ఈ విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును - మిగతా 2 లో

# విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం

- అభినందించిన సీఎం చంద్రబాబు
- జీఎస్టీ పోటీల విజేతలతో సీఎం చంద్రబాబు భేటీ
- భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 13 జిల్లాల నుంచి ఎంపికైన 17 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం
- జీఎస్టీ ప్రయోజనాలపై విద్యార్థుల చక్కటి అవగాహన
- సంస్కరణల ఫలాలు అందడానికి సమయం పడుతుందన్న సీఎం



భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ

- మిగతా 2 లో

## వడ్డెర్లకు చేయూతనిచ్చేలా
# కీలక నిర్ణయం

- మైనింగ్ లీజుల్లో వడ్డెర కులస్తులకు 15 శాతం రిజర్వేషన్లు
- సీనరేజ్, ప్రీమియంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయం
- రాష్ట్ర ఖనిజ సంపదపై పూర్తిస్థాయి అధ్యయనానికి సీఎం ఆదేశం
- గనుల తవ్వకాలపై శాటిలైట్, డ్రోన్లతో పటిష్ట నిఘా
- ఉచిత ఇసుక విధానం సామాన్యుడికి చేరేలా చూడాలని స్పష్టం
- పెండింగ్‌లో ఉన్న 6,500 మైనింగ్ దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్




రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ లీజుల కేటాయింపులో వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన విధానాన్ని తక్షణమే రూపొందించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సీనరేజి, ప్రీమియం వంటి చెల్లింపుల్లో వారికి 50 శాతం రాయితీ

- మిగతా 2 లో

## ఏపీకి వర్ష సూచన
## మూడు జిల్లాలకు అలర్ట్




**చురుగ్గా కదులుతున్న ఈశాన్య రుతుపవనాలు**

**నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్ష సూచన**

**పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం**

**హెచ్చరికలు జారీ చేసిన విపత్తుల నిర్వహణ సంస్థ**

**మరో 13 జిల్లాల్లో మోస్తరు వర్షాల అంచనా**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**

# సంపాదకీయం

## లొంగుబాట్లు



ఆవిర్భవించి దాదాపు అరవయ్యేళ్లు కావస్తుండగా నక్సలైట్ ఉద్యమం తొలిసారి కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. అరెస్టులు, నిర్బంధాలు, ఎన్‌కౌంటర్లు ఆ ఉద్యమానికి కొత్త కాకపోయినా, ఈ స్థాయిలో బీటలు వారటం ఇదే ప్రథమం. మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాలరావుతో సహా 61 మంది నక్సలైట్లు గడ్చిరోలిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ముందు బుధవారం లొంగిపోయారు. అస్త్ర సన్యాసం చేసినవారు అప్పగించిన ఏకే -47లు, ఇతర తుపాకులు స్వీకరించి అందుకు బదులుగా వారికి సీఎం రాజ్యాంగ ప్రతులు అందజేశారు. నక్సల్స్‌కు బలమైన స్థావరంగా భావించే అబూజ్‌మాడ్ పూర్తిగా భద్రతా బలగాల అదుపులోకొచ్చిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించి ఛత్తీస్‌గఢ్‌లో నిన్న, ఈ రోజు 197 మంది లొంగిపోయారని తెలిపారు. మొత్తం ఈ రెండు రోజుల్లో 258 మంది ఉద్యమానికి వీడ్కోలు చెప్పారు. ముఖ్యంగా ఉత్తర బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు ప్రభావం పూర్తిగా అంతరించింది. గత కొన్ని నెలలుగా ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మాడ్, జారండ్‌లోని పలు ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. బయటినుంచి వెళ్లిన క్యాడర్‌తోపాటు పలువురు ఆదివాసీలు కూడా వీటిల్లో మరణించారు. ఈ పరిణామాలు గమనిస్తే వచ్చే ఏడాది మార్చి 31 కల్లా మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేయాలన్న కేంద్ర సంకల్పం నెరవేరేలా కనబడుతోంది. పీపుల్స్ వార్‌గా 1980లో ఆవిర్భవించిన పార్టీ ఇరవయ్యేళ్లలో పెనువేగంతో విస్తరించింది. 2000వ సంవత్సరంలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీఎల్‌జీఏ), 2004లో మావోయిస్టు పార్టీగా రూపుదిద్దుకున్న సమయానికి దేశంలోని 92,000 చదరపు కిలోమీటర్ల పరిధిలోని 180 జిల్లాల్లో దాని ప్రభావం ఉన్నదని అప్పట్లో కేంద్రం ప్రకటించింది. నక్సలైట్ ఉద్యమం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద ముప్పని తెలిపింది. తాజాగా ఆ ఉద్యమ ప్రభావం 11 జిల్లాలకు పరిమితమైంది. వాటిల్లో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని మూడు జిల్లాలు – బీజాపూర్, సుక్మా, నారాయణ్‌పూర్‌లలో మాత్రమే నక్సల్ తీవ్రత అధికంగా ఉన్నదని కేంద్ర హోంమంత్రిత్వ వర్గాల కథనం. దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాక మొదట్లో మందకొడిగా ప్రారంభమైన మార్పులు తర్వాత కాలంలో వేగం పుంజుకున్నాయి. పర్యవసానంగా మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాల నుంచి ఉద్యమంలోకి రిక్రూట్‌మెంట్ గణనీయంగా తగ్గింది. ఆదివాసీ యువత రాక కొంతమేర పెరిగిన మాట వాస్తవమే అయినా ఏదో సంచలనాత్మక ఘటనల సందర్భంలో తప్ప మావోయిస్టు స్వరం వినబడటం తగ్గింది. సాధారణ ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లపై ఆ పార్టీ వైఖరేమిటో తెలియని స్థితి నెలకొంది. ఇప్పటికీ ఆకలి, దారిద్ర్యం ఉన్నా, గతంలో మాదిరి కాక వాటి నివారణకు ప్రభుత్వాలు ఏదో మేరకు పథకాలు రచించి అమలు చేస్తున్నాయి. తమ డిమాండ్లు అరణ్య రోదనగా మిగిలే గతకాలపు పరిస్థితి మారి, ఎవరో ఒకరు గొంతెత్తటం, వాటివల్ల సానుకూల ఫలితాలు రావటం సామాన్య ప్రజలకు ఊరటనిస్తోంది. అణచివేత, నిషేధాలతో అజ్ఞాత వాసంలో ఉండటం వల్ల కొద్దోగొప్పో బలం ఉన్న ప్రాంతాల్లో కూడా మావోయిస్టులు వెనువెంటనే స్పందించే శక్తి లేకపోయింది. అంతక్రితం మాటేమోగానీ... మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావు ఎదురు కాల్పుల్లో మరణించిన తర్వాత పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన అంతర్మథనం మొదలైనట్టు కనబడుతోంది. మొన్న ఆగస్టులో సాయుధ పోరుకు తాత్కాలిక విరామం ప్రకటిద్దామంటూ మల్లోజుల పేరిట లేఖ విడుదలైనప్పుడు అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం అని అందరూ అనుకున్నా పార్టీలో పలు కమిటీల మద్దతు కూడా ఉన్నదని మీడియా కథనాలు తెలిపాయి. ఇప్పుడేర్పడిన సానుకూల స్థితిని ఆదివాసీ జీవితాల మెరుగుకు వినియోగించటంతో పాటు పర్యావరణానికీ, ఆదివాసీ సంస్కృతికీ విఘాతం కలగని అభివృద్ధి నమూనాల రూపకల్పనకు పాలకులు కృషి చేయాలి. మన రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలుచేస్తే సమస్యలు తలెత్తవు. ఆ వెంబడే వచ్చే సామాజిక, రాజకీయ ఉద్యమాలూ ఉండవు. లేకుంటే అసంతృప్తి రూపం మార్చుకుంటుంది తప్ప సమసి పోదు.

## విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం

**మొదటిపేజీ తరువాయి** – సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ అంశాలపై విద్యార్థుల అవగాహన ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవోపై హైకోర్టు సీరియస్

**మొదటిపేజీ తరువాయి** – దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు, ఇప్పటికే తిరుమల పరకామణిలోని కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తునకు సంబంధించిన ప్రాథమిక నివేదికను, సీజ్ చేసిన ఫైళ్లను శుక్రవారం కోర్టుకు సమర్పించారు. గతంలో రవికుమార్ అనే ఉద్యోగి పరకామణిలో భారీగా అవకతవకలకు పాల్పడినట్లు 2023లో ఆరోపణలు వచ్చాయి. అయితే, అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ అధికారులు ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరపకుండా లోకాయుక్త ద్వారా రాజీ కుదిర్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో న్యాయస్థానం ఈ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతోంది.

## నేడే బీసీ బంద్




**మొదటిపేజీ తరువాయి** – రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో డీజీపీ పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. బంద్ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ పేర్కొన్నారు.

**బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

బీసీ సంఘాలు తలపెట్టిన బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అపాయింట్‌మెంట్ ఇప్పిస్తే వారితో పాటు తాము కూడా ప్రధానమంత్రి, రాష్ట్రపతిని కలుస్తామని ఆయన అన్నారు.

# వడ్డెర్లకు చేయూతనిచ్చేలా కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి** – ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకురావాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు లీజులు కేటాయించడమే కాకుండా, వారిని ఎంఎస్ఎంఈలుగా ప్రోత్సహించేలా ప్రస్తుత పాలసీలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు.

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ఇక, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని... ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు




రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు.

**విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం**

రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# ఏపీకి వర్ష సూచన... మూడు జిల్లాలకు అలర్ట్

**మొదటిపేజీ తరువాయి** – ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ముఖ్యంగా మూడు జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, శనివారం నాడు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలు పిడుగులతో కూడి ఉండే ప్రమాదం ఉన్నందున, ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షం పడుతున్న సమయంలో చెట్లు, భారీ హోర్డింగులు, విద్యుత్ స్తంభాల కింద నిలబడటం సురక్షితం కాదని స్పష్టం చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు పొలాల్లో ఉండవద్దని ప్రత్యేకంగా సూచించారు. ఇదే సమయంలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. ఈ ప్రాంతాల్లో కూడా పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రజలు వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ కోరింది.



# మావోయిస్టు ఉద్యమ చరిత్రలో మరో అతిపెద్ద లొంగుబాటు

**మొదటిపేజీ తరువాయి** – స్రవంతిలో కలిసిపోయిన 208 మందిలో మాడ్ డివిజన్ కార్యదర్శి రనిత సహా 100 మంది మావోయిస్టులు ఉన్నారు. ఇద్దరు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 15 మంది డివిజనల్ కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లొంగుబాటుతో అబూజ్ మడ్ అడవుల్లో ఎక్కువ భాగం నక్సల్స్ ప్రభావం నుంచి విముక్తి పొందిందని అధికారులు పేర్కొన్నారు. ఉత్తర బస్తర్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న రెడ్ టెర్రర్‌కు ఇదొక ముగింపని తెలిపారు.

**లొంగిపోయిన వారిలో వివిధ కేడర్లకు చెందినవారు!**

లొంగిపోయిన వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. వీరిలో ఒకరు కేంద్ర కమిటీ సభ్యుడు, నలుగురు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 21 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 61 మంది ఏరియా కమిటీ సభ్యులు, 98 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. మిగిలిన 22 మంది ఇతర కేడర్లకు సంబంధించిన వారున్నారు. ఈ అతిపెద్ద లొంగుబాటుతో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో శాంతి, అభివృద్ధి ప్రయత్నాలు వేగవంతం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఒకప్పుడు భారతదేశంలో వామపక్ష తీవ్రవాదానికి కంచుకోటగా ఉన్న బస్తర్ డివిజన్?, ఇకపై అభివృద్ధి పథంలో నడుస్తుందని వారు తెలిపారు.

**చారిత్రాత్మకమైన రోజు: సీఎం**



ఇదిలా ఉండగా మావోల లొంగుబాటు గురించి ఛత్తీస్?గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఇదివరకే మీడియాతో మాట్లాడారు. ఆయు ధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిసే వారిని ప్రశంసించారు. మావోల లొంగుబాటు ఛత్తీస్‌గఢ్‌కే కాదు, మొత్తం దేశానికే చారిత్రా త్మకమైన రోజని అభివర్ణించారు. రాజ్యాంగంపై నమ్మకం చూపిస్తూ పెద్ద సంఖ్యలో నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి చేరనున్నట్లు తెలి పారు. ఆయుధాలు వదిలి లొంగిపోయేవారిని తాము స్వాగతిస్తున్నామని, అలాగే వారికి నైపుణ్యం, పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుదిముట్టిస్తామని హోంమంత్రి ఇదివరకే ప్రకటించారు. ఆపరేషన్ కగార్ చేపట్టి విస్తృతంగా కూబింగ్ చర్యలు నిర్వహించారు. మావోలు ఆయుధాలు వదిలి లొంగిపోవాలని, లేదంటే వారికి భద్రతా బలగాలు సరియైన సమాధానం చెబుతాయన్నారు.

# మద్యం టెండర్లకు భారీగా తగ్గిన డిమాండ్

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియకు అనూహ్యంగా స్వల్ప స్పందన లభిస్తోంది. దరఖాస్తుల గడువు ముగింపునకు ఒక్క రోజే మిగిలి ఉన్నప్పటికీ, ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఎంతగా దిగజారిందంటే, దరఖాస్తులు పెంచేందుకు గాను.... గతంలో లైసెన్సులు పొందిన వారికి స్వయ ంగా సందేశాలు(ఎస్ఎంఎస్) పంపి మరీ దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. రేపటితో ఈ గడువు ముగియనుంది. అయితే, గురువారం నాటికి కేవలం 25 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు తెలిపాయి. బుధవారం వరకు 9,600 దరఖాస్తులు రాగా, గురువారం ఒక్కరోజే 10 వేల దరఖాస్తులు వచ్చాయి. అయినప్పటికీ, ఈ సంఖ్య గతేడాదితో పోలిస్తే చాలా తక్కువ. గత ఏడాది మద్యం దుకాణాల కోసం ఏకంగా 1.31 లక్షల దరఖాస్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య దారుణంగా పడిపోయింది. చివరి రోజు దరఖాస్తులు వెల్లువెత్తినా, మొత్తంగా లక్ష లోపే పరిమితం కావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణా మం ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మద్యం వ్యాపారంపై ఆసక్తి తగ్గడానికి పలు కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం మందగించడం, ఇతర వ్యాపారాలు ఆశాజనకంగా లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. దీనికి తో డు, కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి పోటీని తగ్గించు కునే ప్రయత్నంలో భాగంగానే దరఖాస్తులు తక్కువగా వేస్తున్నారనే ఆరో పణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఏదేమైనా, దరఖాస్తుల కోసం అధికారులు పడరాని పాట్లు పడటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# గ్లోబల్ కంపెనీలకు కేరాఫ్ హైదరాబాద్

**మొదటిపేజీ తరువాయి** – **అమెరికా కంపెనీలు హైదరాబాద్‌లోనే :** రాజధానిలో 10 రోజులకు ఒక కొత్త జీసీసీ ఏర్పాటు అవుతోందని వెల్లడించింది. అమెరికా కంపెనీలు అధికంగా హైదరాబాద్‌లో తమ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. వేగంగా ఎదగడానికి ఉన్న అవకాశాలు, నాయకత్వ అనుభవం, నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను బహుళ జాతి కంపెనీలు పరిశీలించి హైదరాబాద్‌లో జీసీసీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని వివరించింది. మౌలిక సదుపాయాలకు తోడు ప్రభుత్వ మద్దతు కూడా ఇందుకు ఉపకరిస్తోందని విశ్లేషించింది.


**గత మూడేళ్లలో 40 శాతం :** నివేదిక ప్రకారం గత మూడేళ్లలో దేశంలో ఏర్పాటైన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో 40% హైదరాబాద్‌కు, బెంగళూరుకు 33% వచ్చాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని 360 జీసీసీల్లో 3.1 లక్షల మంది నిపుణులు పనిచేస్తున్నారు. ఇది తెలంగాణలోని నైపుణ్య ఉద్యోగాల్లో 14% వాటా కలిగి ఉంది. జీసీసీ ఉద్యోగుల్లో 33% మంది మహిళలే ఉండగా అందులోనూ నాయకత్వ స్థానాల్లో 19%మంది ఉన్నారు. రాష్ట్రంలో 47.8 లక్షల మంది సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోలిస్తే వ్యయాలు తక్కువ కావడం, సాంకేతికత సహా సాంకేతికేతర పారిశ్రామిక రంగాలు విస్తరించి ఉండటం హైదరాబాద్‌కు ప్రధాన సానుకూలతలుగా మారినట్లు ఎక్స్‌ఫీనో నివేదిక పేర్కొంది.

**సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలుగా :** అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థల ఉప కార్యాలయాలనే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు అంటారు. అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు చెందిన కంపెనీలు తమ ప్రధాన కార్యాలయాలకు పొరుగు, ప్రాసెస్ సేవలను అందించేందుకు నైపుణ్యంతోపాటు, చవకగా మానవ వనరులు లభించే ఇతర దేశాల్లో జీసీసీలను ఏర్పాటు చేస్తున్నాయి. వీటిని ఐటీ, ఆర్ అండ్ డీ, ఫైనాన్స్, టెలికాం, బ్యాంకింగ్, వినియోగదారుల మద్దతు వంటి బహుళ సేవలను అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాయి. ఇందుకు భారీస్థాయిలో ఏఐ, జెన్ ఏఐ, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్, ఐవోటీ, క్లౌడ్, ఆగ్‌మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ వినియోగాన్ని పెంచుతున్నాయి.

**ప్రపంచంలో సగానికి పైగా భారత్‌లోనే :** వెస్టియన్ కన్సల్టింగ్ సేవల సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 3,200 జీసీసీలు ఉన్నాయి. వీటిలో 53% అంటే 1700 కేంద్రాలు భారత్‌లోనే ఏర్పాటయ్యాయి. అయితే, 2028 నాటికి దేశంలో జీసీసీల సంఖ్య 2100కు పెరుగుతుందని రిపోర్టు అంచనా వేసింది. బెంగళూరులో అత్యధికంగా 487 సెంటర్లు ఉండగా 273 జీసీసీ కేంద్రాలతో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా ఉన్నవాటిలో 20 శాతానికిపైగా భాగ్యనగరంలోనే ఉన్నాయన్న మాట. బెంగళూరు, భాగ్యనగరం తర్వాత చెన్నై, దిల్లీ, ముంబయి, పుణె వంటి నగరాల్లో జీసీసీలు అధికంగా ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి.

**వందలాది జీసీసీ సెంటర్లు :** హైదరాబాద్‌లో వందలాది జీసీసీ సెంటర్లు ఉన్నాయి. వాటిలో జీవ శాస్త్రాలు, ఫార్మా రంగానికి చెందిన బహుళ జాతి కంపెనీల కేంద్రాలు ఉన్నాయి. ప్రముఖ 10 ఫార్మా కంపెనీల్లో 8 సంస్థల జీసీసీలు భాగ్యనగరంలోనే ఉండటం విశేషం. ఇవే కాకుండా హెల్త్‌కేర్ సేవల సంస్థ అయిన ఎవర్‌నార్త్, ప్రపంచంలోని అతిపెద్ద యానిమల్ హెల్త్ కంపెనీ అయిన జోటిస్ పరిశోధనా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. ఐటీ, సాఫ్ట్‌వేర్ విషయానికి వస్తే గూగుల్, మైక్రోసాఫ్ట్, డెల్ టెక్నాలజీస్, అమెజాన్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అనేక సంస్థలు ఉన్నాయి. బ్యాంకింగ్ కంపెనీలతో పాటు అంతర్జాతీయ బీమా సంస్థల కేంద్రాలు భాగ్యనగరంలో ఉన్నాయి. వీటితో పాటు హెల్త్ కేర్ అండ్ లైఫ్ సైన్స్, ఆటోమేటివ్ అండ్ ఏరోస్పేస్, ఈ-కామర్స్ తదితర రంగాలకు చెందిన జీసీసీ కేంద్రాలు హైదరాబాద్‌లో కొలువు దీరాయి. జీసీసీ కేంద్రగా హైదరాబాద్ : భాగ్యనగరంలోని హైటెక్‌సిటీ, ఫినాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, మదాపూర్ ప్రాంతాల్లో జీసీసీలు ఎక్కువగా ఉన్నాయి. భవిష్యత్తులో జీసీసీ కేంద్రాలకు హైదరాబాద్ హబ్?గా మారి తెలంగాణ రాష్ట్రం వన్? ట్రిలియన్ డాలర్ల ఏకానమీ చేరుకునేందుకు దోహదం చేస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి ఇంటికి బాంబు బెదిరింపు



**మొదటిపేజీ తరువాయి** – విచారణలో ఒక ఆసక్తికర విషయం బయటపడింది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఈ ఏడాది సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన బెదిరింపు వచ్చిన మైలాపూర్‌లోని ఇంటిని దాదాపు ఏడాది క్రితమే ఖాళీ చేసినట్లు పోలీసు వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం ఆయన చెన్నైలోని అత్యంత కీలకమైన పోయెస్ గార్డెన్ ప్రాంతంలో ఒక అద్దె అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. వీఐపీ భద్రతా నిబంధనల ప్రకారం, అధికారులు ఆయన ప్రస్తుత నివాసమైన పోయెస్ గార్డెన్‌కు చేరుకున్నారు. అయితే, వారు వెళ్లేసరికి ఆ అపార్ట్‌మెంట్‌కు తాళం వేసి ఉండటంతో లోపల తనిఖీలు చేయడానికి వీలుపడలేదు. పరిసర ప్రాంతాలను పరిశీలించిన తర్వాత, ఇది ఆకతాయిల పనే అయి ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ బెదిరింపు ఈమెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో చెన్నైలోని ప్రముఖులను, సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి నకిలీ బెదిరింపులు ఎక్కువ య్యాయి. ఈ ఏడాది జులై నుంచి ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో 150కి పైగా పాఠశాలలకు, పలు ఆసుపత్రులకు కూడా ఇలాంటి బెదిరింపు ఈమె యిల్స్ రావడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ మెయిల్స్ ఎక్కువగా విదేశీ సర్వర్ల నుంచి పంపినట్లు గుర్తించారు. ఈ ఘటనల వెనుక ఉన్న వారిని పట్టుకునేందుకు సైబర్ క్రైమ్ యూనిట్లు దర్యాప్తు ముమ్మరం చేశాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 18-10 - 2025

# నేడు జరిగే బీసీ సంఘాల తెలంగాణ బందు కు సిపిఐ సంపూర్ణ మద్దతు..

## సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ గౌడ్..



**డోర్నకల్, తెలంగాణ సేన ప్రతినిధి :-** స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు న్యాయపరంగా రావాల్సిన 42% రిజర్వేషన్ల హక్కుల సాధనకై సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిది లో చేర్చి బీసీలకు న్యాయపరంగా రావాల్సిన రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ని పార్టీలకతీతంగా న్యాయపరంగా బిల్లును ఆమోదింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని నేడు జరిగే బీసీ సంఘాల తెలంగాణ బందు కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలియజేశారు.

# తాళ్ల సంకీస గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

## సిరోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి..



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలోని తాళ్ల సంకీస గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు.ఈ కార్యక్రమాన్ని సిరోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తాళ్ల సంకీస గ్రామస్థులు బిఆర్ఎస్ పాలనలో నిరుత్సాహం వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు మరియు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు.కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రునాయక్ నాయకత్వంలో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి వైపు వేగంగా కదులుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, నియోజకవర్గ మూడు మండల ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిక్షమయ్య,సీనయ్య,కామ సంజీవ,కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వేణు,యూత్ నాయకులు ఆంగోత్ సురేష్, కాలం ప్రభాకర్ రెడ్డి,శంకర్, యూత్ ఉపాధ్యక్షులు సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి..

## ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు.



**తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో కార్డి యోపల్మనరీ రిసెస్సిటేషన్ (సీపీఆర్)పై పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేసే సిబ్బందికి అవగాహనకల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా స్పృహతప్పి శ్వాసతీసుకోడంలో ఇబ్బందిపడే పరిస్థితులు ఎదురైనప్పుడు గుండె, ఊపిరితిత్తుల మధ్యలో రక్తప్రసరణ సరిగా జరిపించేందుకు,మెదడుకు రక్తప్రసరణ జరిగేలా సీపీఆర్ దోహదపడుతుందని తెలిపారు. ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు అత్యవసర వైద్య చికిత్స ద్వారా గుండె తిరిగి కొట్టుకునే వరకు సిపిఆర్,మెదడు,ఇతర అవయవాలకు ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తాన్ని ప్రవహించేలా చేస్తుంది.గుండె ఆగిపోయినప్పుడు శరీరానికి ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తము లభించదు.ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తం లేకపోవడం వల్ల కొన్ని నిమిషాలలో మెదడు దెబ్బతింటుందని.అందువల్ల సిపిఆర్ అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, సిపిఆర్ ఎలా చేయాలో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపెర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్,లక్ష్మికుమారి, మాధవి,పల్లె దవాఖాన సిబ్బంది సిరి,ఉపేంద్ర,సతీష్, సాయిశ్రీ, సౌజన్య, అఖిల, సరిత,హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎమ్ఎస్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలి

## ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 17 (తెలంగాణ సేన) :** శృంగేరి జగద్గురులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి ధర్మ విజయ యాత్రలో భాగంగా ఈ నెల 19,20 తేదీలలో వేములవాడకు విచ్చేయుచున్న సందర్భంగా స్వామివారికి ఘనంగా స్వాగతం పలకడానికి తగిన ఏర్పాట్లపై వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆవరణలోని ఓపెన్ స్లాబ్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా లోక కళ్యాణార్థం అన్ని వర్గాలను, అన్ని పక్షాలను కలుపుకొని వెళ్ళాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం.శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర శర్మ జగద్గుర్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నా భూతో నా భవిష్యత్తు అనేలా స్వాగతం పలకాలి. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా స్వాగత ఏర్పాట్లు ఉండాలి. ఆకాశమే హద్దుగా అందరికి నచ్చిన రీతిలో ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాట్లు చేయాలి. వేములవాడ పట్టణంతోపాటు పరిసర మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి అని కోరడం జరిగింది.

# మీమెంతో మాకంతా.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం బీసీ బంద్ విజయవంతం చేద్దాం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 17 :** హుజురాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం మాట్లాడుతూ మీమేంతో మాకంతా.. రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రేపు నిర్వహించే బిసీ బందును విజయవంతం చేయాలి. మన ఐక్యతే మన శక్తి, మన భవిష్యత్తు కోసం ఈ రోజు ఒక్క అడుగు ముందుకి వేయండి. బీసీ సమాజం గళం వినిపించే రోజు ఇదీ. బీసీ బంద్ ను శాంతియుతంగా, ఐక్యంగా విజయవంతం చేద్దాం. మన హక్కులు మన చేతుల్లోనే ఉన్నాయి, బీసీల గౌరవం కోసం బీసీ బంద్ మనందరి కర్తవ్యము. న్యాయం కోసం మనం ఒక్కటవుదాం. మన బంద్ ఎవరికి వ్యతిరేకం కాదు, మన హక్కుల కోసం ఐక్యత ప్రదర్శన ఇవ్వాలని కోరుతున్నాను శాంతియుతంగా, బంద్ విజయవంతం చేద్దాం బీసీ సమాజం అందరూ ఒక్క తాటి మీద నిలవాలని కోరుతున్నాను అని అన్నారు.

# జూబ్లీహిల్స్ ని కదిలించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్..

## – లక్ష మంది కార్యకర్తలతో నామినేషన్ దాఖలు




**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నేడు రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఘనంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు , రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సి.ఎన్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహభరిత నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సవంగా మార్చారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, ప్రజల ఆశీర్వాదం తమకే లభిస్తుందని పార్టీ నేతలు నమ్మకం వ్యక్తం చేశారు.

# అంబర్‌పేట్ ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ మహాధర్నా..





**తెలంగాణ సేన న్యూస్ హైదరాబాద్:**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై బూటు విసిరిన వ్యక్తిపై ఢిల్లీ పోలీసులు సుమోటో కింద కేసు నమోదు చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్పీఎస్ – ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట్ మండల ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ఈరోజు మహాధర్నా జరిగింది.గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా MSP తెలంగాణ కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, %మీరా% జిల్లా అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జి TV నర్సింహా మాదిగ పాల్గొన్నారు.సమావేశాన్ని జాతీయ నాయకుడు ఎడవల్లి యాదయ్య మాదిగ సమన్వయం చేయగా, MSF అధ్యక్షుడు చెడిపల్లి రఘువరన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఇంజం వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ –ఈ దాడి గవాయ్‌పై కాదు, ఇది రాజ్యాంగంపై దాడి. దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై తగిన చర్యలు తీసుకొని శిక్షించే వరకు పోరాటం కొనసాగుతుంది,” అని తెలిపారు. “రాకేష్ కిషోర్ వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి విచారణ జరిపించి శిక్షించాలి,” అని కూడా ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, నాయకులు ఎంఆర్ఓ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోహెడ మల్లేష్, MSF హైదరాబాద్ జిల్లా నాయకులు మంద అనిల్ మాదిగ, నర్వ దాస్ మాదిగ, నర్సింగ్ రావు, దప్పు ఎల్లన్న మాదిగ, ఈట దర్శన్ మాదిగ, నల్లకుంట శేఖర్ మాదిగ, లడ్డు మాదిగ, ప్రతాప్ మాదిగ, సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల లో మా వాటా తేల్చండి

## ఎం బి సి సంక్షేమ సంఘం



**హైదరాబాద్. అక్టోబర్ 17, తెలంగాణసేన ::** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బి సి ల కు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లలో మైనారిటీ వెనకబడిన కులాల వాటా తేల్చలని మైనారిటీ వెనకబడిన కులాల (ఎం బి సి) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణ గురై, రిజర్వేషన్ ఫలితాలు అందుకోలేని స్థితిలో మైనారిటీ వెనకబడిన కులాలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం అమలు చెయ్యాలని చూస్తున్న 42శాతం రిజర్వేషన్లలో ఎంబిసిల జనాభా నిష్పతి ప్రకారం మేమెంతో–మాకంత వాటా కేటాయించాలి అని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎం బి సి సంక్షేమ సంఘం (ఎంబీసీ) అధ్యక్షులు గోగికార్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బి సి రిజర్వేషన్ ల లో పార్టీ పరంగా మా ఎం బి సి ల కు ఎంత శాతం కేటాయిస్తారో స్పష్టం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఎం బి సి నేతలు కోరారు. బి సి లలో కొన్ని కులాలు(నాలుగు/ఐదు) మాత్రమే రిజర్వేషన్ ఫలితాలు అందుకుని కొంత మెరుగైన స్థితి లో ఉన్నాయని, అత్యధిక జనాభా కలిగిన, అత్యల్ప కులాల మైన మా ఎంబిసి లు ఆర్థిక,సామాజిక రాజకీయ రంగాలలో అణిచివేతకు, నిర్లక్ష్యానికి, నిరాదరణ కు గురై ఉన్న నేపథ్యంలో జనాభా నిష్పత్తి ప్రకారం మేమెంతో మాకంత వాటా అనే ఈ డిమాండ్ పట్ల మీ వైఖరి తెలియచేయాలని తెలంగాణా సిగనిఫికెన్స్ అధికార, ప్రతిపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ ల అంశాన్ని తొమ్మిదివ షెడ్యూల్ లో చేర్చి చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీ జరిగే బంద్ కు తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మోహన్ బైరాగి, రాచకొండ రమేష్, ఎం బీసీ కులాల ప్రతినిధులు వెంకటాచారి, గురుచరణ్, సత్యం వంశరాజ్, సోమాచారీ, చింత స్వామి, పాపని నాగరాజు,నిమ్మల వీరన్న,సురేష్ సబ్బే,నగేష్,సుమిత్రాబాయి,జీజ రాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలి

## డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్






**ముధోల్ అక్టోబర్ 17:తెలంగాణ సేన న్యూస్ :** విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలని డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్ పేర్కొన్నారు . ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల తెలుగు మీడియం మరియు ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం ముధోల్ విద్యార్థినిలకు డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్ 275 విద్యార్థినిలకు నోటుబుక్కు, పెన్ను మరియు 10వ తరగతి విద్యార్థులకు పెన్ను, నోటుబుక్కు ,పరీక్ష ప్యాడ్లు ఉదార స్వభావంతో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్ (బ్రహ్మేశ్వర్ గారు తన సందేశంలో విద్యార్థినిలు క్రమశిక్షణతో ఆనందంతో బాగా చదువుకొని, అమ్మ నాన్నలను గౌరవిస్తూ గురువులను గౌరవిస్తూ మంచి స్థాయిలో ఎదగాలని సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని కోరారు, మంచి స్థాయిలో ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు తన వంతు సాయం ఎల్లవేళలా చేయడానికి నిరంతరం తపిస్తానని, నాకు అవకాశం ఇచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారికి ఉపాధ్యాయ బృందానికి,ధన్యవాదాలు తెలిపారు. స్వామీజీని పాఠశాల తరఫున సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. గీత మేడం. కవిత మేడం స్వర్ణలత మేడం,నీరజ మేడం, అంజుం మేడం, కొక్కుల గంగాధర్ , సరితా దేవి మేడం లక్ష్మి ఉషా కిరణ్ మై కవిత ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్టాఫ్,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం




**వేములవాడ, అక్టోబర్ 17 ( తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ & ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, ప్రతమ జిల్లా మహాసభ వేములవాడ లోని గుమ్మి. పుల్లయ్య భవన్ లో నిర్వహించడం జరిగింది.ఈ మహాసభ లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి వి. జైపాల్ రెడ్డి హాజరైన్నారు. ఇట్టి సభ ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సభలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, కె. వి. అనసూర్య, పండుగ. పోచమల్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా సురవరం. సుధాకర్ రెడ్డి, ఈ రోజు మరణించిన మున్సిపల్ కార్మికుడు సందరగిరి. శ్రీనివాస్ లకు నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సుప్రీం కోర్ట్ చెప్పిన విదంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఫ్, సౌకర్యాలు కల్పిస్తూ, ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ చేపించాలని, 7,8 తరగతి చదివిన వారితో, చదువు రాని వారితో మున్సిపల్ లో డ్రైవింగ్ లైసెన్స్ లేని వారితో ట్రాక్టర్ లు ఇతర వాహనాలు నడిపించేలా అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే కార్మికునికి ఇన్సూరెన్స్ రావడం లేదని, ప్రతి వాహనానికి సైతం ఇన్సూరెన్స్ అధికారులు చేయించాలని, ప్రమాదభిమా 25 లక్షలు ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని, బట్టలు, సబ్బులు, శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని, ప్రతినెలా వేతనాలు చెల్లించాలని, వారంలో ఒకరోజు దశల వారీగా పూర్తి రోజు సెలవు దినంగా వుండాలని, పండగ సెలవులు ఇవ్వాలని అన్నారు. అనంతరం నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుగా అజ్జ. వేణు, గౌరవ అధ్యక్షులుగా కడారి. రాములు, అధ్యక్షులు సుంకపాక. పర్శరాములు, ఉపాధ్యక్షులు పెంట. నరేష్, గాజుల. వజ్రవ్వ, తాండ్ర. రాజేందర్, ప్రధాన కార్యదర్శి గా పందుల. మల్లేశం, సహాయ కార్యదర్శి గా పిట్టల. రాజశేఖర్, కార్యదర్శులు గా ముప్పిడి. తిరుపతి, నామాల. వేణు, తాండ్ర. నర్సవ్వ, పెంట. రాజవ్వ, కోశాధికారి పెంట. భారతమ్మ, కౌన్సిల్ సభ్యులు వాల్మీకి. ఊర్మిల, ఎదురుగట్ల. దుర్గయ్య, బండ. లక్ష్మన్, పెరుమని. నాగరాజు, గాజుల. చంద్రయ్య, సుంకపాక. నరేష్, గుడిసె. రాజయ్య, గద్దపాక. మహేష్, కుమ్మరి. రాజేష్, కుమ్మరి. నారాయణ, సంగెపు. రాజు, కుంటాల. హరీష్, నమిలికొండ. రఘు, పెంట. గట్టవ్వ, ఎడ్ల. భాబు లు ఎన్నిక కాబడ్డారు. అనంతరం సందరగిరి. శ్రీనివాస్ భౌతిక కాయాన్ని రాష్ట్ర, జిల్లా నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.

# పశువులకు అంటు వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలి.

## జిల్లా పశు వైద్యాధికారి డా. బలిక్ అహ్మద్




**ముధోల్ అక్టోబర్ 17:తెలంగాణ సేన న్యూస్ :** పశువులకు అంటు వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలని జిల్లా పశు వైద్యాధికారి డా. బలిక్ అహ్మద్ పేర్కొన్నారు. రక్షణ కల్పించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా అందజేశారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని పశు వైద్య ఆసుపత్రి, గ్రామంలోని పలు కాలనీలోని పశువులకు ఈ వ్యాధి టీకాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి మాట్లాడుతూ ....జీవనోపాధినిస్తున్న మూగజీవాల్లో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు గాలికుంటు వ్యాధి నివారణ (ఏఫ్ఎండీ) అత్యంత కీలకం. పాడిపశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పాడిరైతులు తీవ్రమైన నష్టాలను చవిచూడాల్సివస్తుంది. దేశవాలి పశువుల్లో కన్నా సంకర జాతి పశువుల్లో ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. పికార్నో అనే వైరస్ ద్వారా ఈ వ్యాధి పశువుల్లో త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఈ కార్యక్రమంలో ముధోల్ ఏడి డాక్టర్ సురేష్, పశువైద్యులు డాక్టర్ రవీందర్, పశువైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు


# ఉచితంగా మందులు పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్



**ముధోల్ :అక్టోబర్ 17 :తెలంగాణ సేన న్యూస్** :ముధోల్ మండల కేంద్రానికి చెందిన రక్తపోటుతో బాధపడుతున్న రోగులకు ఉచితంగా 60 రోజులు సరిపడే మందులను మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్ అందజేశారు. ముధోల్ మండల కేంద్రానికి చెందిన ముత్యాలొల్ల గంగాధర్, మేకల గంగన్న, ముత్యలొల్ల శంకర్,సావిత్రి,ఓం ప్రకాష్, జల్బా,వచ్చల బాయి, సటవబాయి,అనందులొల్ల రాజు, ఇడపొల్ల పండరి పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు సుభాష్ సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ విడిసి అధ్యక్షులు నారాయణ,మాజీ క్యాషియర్ సాయినాథ్, పాల్గొన్నారు,

# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు

## ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్..




**ముధోల్:అక్టోబర్ 18:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ్ లక్ష్మి,షాదిముభారక్, 88 చెక్కు లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికై నుండి ఏడూ సార్లు కళ్యాణ్ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులను పంపిణీ చెయటం జరిగింది అని గుర్తు చేశారు. పెండింగ్లో ఉన్న మిగతా చెక్కులను త్వరలో లబ్ధిదారులకు అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజవర్గంలోని ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానాని అన్నారు. దీపావళి తర్వాత సోయా , మొక్క జొన్న, కొనుగోలు కేంద్రాలను ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, తహాశీల్దార్ శ్రీలత, నాయబ్ తహాశీల్దార్ తెలంగ్ రావ్, ఆర్ఐ నారాయణ రావు పటేల్, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న. నాయకులు గంట శ్రీనివాస్.తాటివార్ రమేష్. సతీష్ రెడ్డి, నిమ్మ పోతన్న, దత్త్రాద్రి, సప్పటోల్ల పోతన్న,లక్ష్మినారాయణ, జీవన్, మోహన్ యాదవ్, సాయినాథ్, కిష్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 18-10 - 2025

# నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

### కలెక్టర్ ఎం హరిత

### ఉల్లాస్ పై సమీక్ష సమావేశం



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 ( తెలంగాణ సేన)** : జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్)పై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ, మెప్మా శాఖ అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు ఫౌండేషనల్ లిటరసీ, బేసిక్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై అవగాహన అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వయోజనుల కోసం అక్షర వికాసం, వాలంటీర్ల కోసం మార్గదర్శిని పుస్తకాలు ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిందని తెలిపారు. అక్షర వికాసం పుస్తకాలు 21,894 రాగా, మార్గ దర్శిని 2,190 పుస్తకాలు వచ్చాయని వెల్లడించారు. ఈ సంవత్సరం జిల్లాలో 23, 387 మంది వయోజనులను గుర్తించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డిఆర్ డి ఓ శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, వయోజన విద్య శాఖ అధికారి ఆంజనేయులు, అన్ని మండలాల ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి "బీసీ బంద్" కు మహబూబాబాద్ జిల్లా యాదవ సంఘం సంపూర్ణ మద్దతు



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 17** : తెలంగాణ చట్టసభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 18న చేపడు తున్న రాష్ట్రవ్యాప్త బంద్ "బంద్ ఫర్ జస్టిస్" కు మద్దతునివ్వాలని 'తెలంగాణ బీసీ జేఏసీ' చైర్మన్ ఆర్. కృష్ణయ్య గారి పిలుపు మేరకు "మహబూబాబాద్ జిల్లా యాదవ సంఘం" సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు మాదరబోయిన యాకయ్య యాదవ్ ప్రకటించారు.బీసీల రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడేందుకు %దీ=గా%, బీజేపీ లకు అర్హత లేదని, ఈ పరిస్థితికి వారే కారణమని మాదరబోయిన యాకయ్య విమర్శించారు.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్ లో పాల్గొంటోంది.. అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్టు భావించాలా?అని ప్రశ్నించారు.అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు పాస్ కోసం %దీ=గా%, బీజేపీ పార్టీలు బీసీ లను వంచిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ముందుండి పోరాడుతున్న తెలంగాణ బీసీ జేఏసీ రేపు (శనివారం) పిలుపునిచ్చిన బంద్ కు సంపూర్ణ మద్దతిస్తున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ చిత్తారి సోమన్న కార్తీక సంద వేంకన్న తథీతరులు పాల్గొన్నారు

# అంకిత భావంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుంది



**తెలంగాణ సేన అక్టోబర్ 17 ( బాసర ప్రతినిధి)** : నిర్మల్ జిల్లా:-బాసర ఆత్మవిశ్వాసం, అంకితభావంతో పనిచేస్తే ఎలాంటి విషయాలు అయినా సాధించవచ్చు అని బాసర ట్రిబుల్ ఐటీ వైస్ ఛాన్సర్ అలిసెరి గోవర్ధన్ అన్నారు. ఆయన వైస్ ఛాన్సర్ గా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకముగా కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉల్లెంగ ముత్యం మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ట్రిబుల్ ఐటీ లో జరుగుతున్నటువంటి మంచి మార్పులను, అంకిత భావంతో పనిచేస్తున్న విధానాన్ని గురించి గురించి కొనియాడారు. విద్యార్థుల అభివృద్ధి కొరకు వారికి ఏ సమస్య వచ్చినా కూడా సమస్య పరిష్కారం కోసం ముందుండి పనిచేసిన అనేక ఉదాహరణలను గురించి వివరించారు. వైస్ ఛాన్సెలర్ గెస్ట్ ఫాకల్టీ ల కోసం చేసిన అభివృద్ధి పనులను గురించి వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. సందర్భంగా వైస్ చాన్సిలర్ గోవర్ధన్ గారు మాట్లాడుతూ ఫ్యాకల్టీలకు అనేక సూచనలు చేశారు. అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాలని, దానితోపాటు మన స్థాయిని కూడా పెంచుకొని మంచి ఫ్యాకల్టీగా పేరు తెచ్చుకోవాలని సూచించడం జరిగింది. ఫ్యాకల్టీలు తమ యొక్క బోధన స్థాయిలను రకరకాల కార్యక్రమాల ద్వారా పెంచుకొని విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ సభ్యులు బైరు రాజేష్, కోటగిరి కృష్ణ, బి.సురేష్, బాదావత్ నవీన్, శ్రీధర్,రాజు, సోఫియా, వీణ, హారిక మొదలగు ఫాకల్టీలు పాల్గొన్నారు.

# """విచిత్ర విద్యాలయం"""



పండితున్ని పామరునిగ మలచి
విజ్ఞానాన్ని దహనము చేసే
పొంతనలేని వింతలు చెప్పే
విద్దూరాల విచిత్ర వేదిక ఇది

వేలి మొనలతో వేలేండ్ల చరితను
ఇంటి గది నుండి ఇష్టానుసారంగా
తెగ రాసేసి జనంపై పోసిన
వక్రీకరణల పుస్తకాలయమిది

కులాల కంపున్న తరగతి గదులలో
మతాల మత్తెక్కె మొండి పాఠాలు
మతిచెడిపోయిన మహా జ్ఞానులిచ్చే
మైకపు మాటల దుర్బోధనా స్థలమిది

అంధ భక్తులనే అమానవీయపు
ఆవేశాల మందలు ఈనిన
అనేక మతాల మూర?పు గుంపుకు
ఆశ్రయమిచ్చిన బురదకుంట ఇది

మూఢనమ్మకాల ఆరిన కట్టెలు
మన నాగరికత అని తిరిగి రాజేసి
మత రాజ్యాల నిర్మాణానికి
దేశ యువతను సిద్ధం చేసిన
మారణహోమపు మైదానమే ఇది


తర్కానాన్ని తునకలు చేసి
గొడ్డుకు మనిషికి తేడా తుడిచి
తొందర పడుతూ అందర్నీ చేరే
తప్పుడు సమాచార సాధనమే ఇది

అజ్ఞాన భారత ఆవిష్కరణకు
అలుపెరుగక మీ మెదడును మీటి
చచ్చిన మెదళ్ళకు చితిని పేర్చిన
వాట్సాప్ విశ్వవిద్యాలయమిది

సత్య అసత్యాలను సరి చూడాల్సిన
శుద్ధ సమాచార సేవకు చేసిన
సుసామాజిక మాధ్యమమే ఇది

నేపా సంతోష్ అచ్యుత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత.8639442397.

# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా అనస్తీషియా దినోత్సవం







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 17** : ఆధునిక వైద్యంలో కీలక పాత్ర వహించే అనస్తీషియా (మత్తు వైద్యం) ప్రాధాన్యతను వివరిస్తూ, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో గురువారం 'ప్రపంచ అనస్తీషియా దినోత్సవం'ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా అనస్తీషియా ఆవిష్కరణ చరిత్రను, వైద్యంలో మత్తు డాక్టర్ల పాత్రను వివరిస్తూ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడడంలో అనస్తీషియా నిపుణుల సేవలను పలువురు కొనియాడారు.అనంతరం, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ (మత్తు డాక్టర్) డాక్టర్ నారాయణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన వైద్య సేవలకు, ఆసుపత్రి అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ సన్మానం జరిగింది.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ%ౕ% ప్రపంచ అనస్తీషియా దినోత్సవం యొక్క చారిత్రక నేపథ్యాన్ని, ఈ వైద్య విధానం ఆవిష్కరణ తర్వాత శస్త్రచికిత్సల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులను వివరించారు. "అనస్తీషియా అనేది కేవలం నొప్పిని తెలియకుండా చేయడమే కాదు, క్లిష్టమైన ఆపరేషన్లలో రోగి యొక్క ప్రాణాలను కాపాడే శక్తివంతమైన సాధన అన్నారు. మత్తు డాక్టర్లు కేవలం ఆపరేషన్ థియేటర్‌కే పరిమితం కాకుండా ఐసీయూ, అత్యవసర విభాగాల్లోనూ క్రిటికల్ కేర్ సేవలు అందిస్తారు," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సోమశేఖర్, ఉమా, గ్లోరీనా, రెజీయన, జ్యోతి, సునీత, శివ, స్రవంతి తదితర వైద్య సిబ్బంది, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కోడెలను సంరక్షించి వ్యవసాయానికి వినియోగించాలి

### పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### అర్హతలు ఉన్న వారికే 102 జతల జీవాల పంపిణీ

### కలెక్టర్ ఎం. హరిత







**వేములవాడ, అక్టోబర్ 17 (తెలంగాణ సేన)** : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి అందించే కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల లో రైతులకు శుక్రవారం కోడెలను ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విప్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్వామి వారికి కోడెలను కట్టే సంస్కృతి వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి అనుమతి ఇచ్చిందని, అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే భక్తులు పాలు మరిచిన తర్వాత జీవాలను అందజేయాలని విప్ కోరారు.

**కోడెల పంపిణీని పరిశీలించిన కలెక్టర్**

కలెక్టర్ ఎం హరిత మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు వాటిని వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి కోడెలను పంపిణీ చేశారు. మొత్తం 102 జతల కోడెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసి ఆధ్వర్యంలో,అఖిలపక్షం మద్దతుతో రేపు వేములవాడ బంధుకు పిలుపు...





**వేములవాడ, అక్టోబర్ 17 (తెలంగాణ సేన)** : స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు సక్రమంగా అందడం లేదని ,అమలు కావడం లేదని,బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా , విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడం లేదని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు పోరాటాలు చేస్తుండగా,ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టగా,రాష్ట్ర జనాభాలో బీసీలు 57.6 శాతం ఉన్నట్లుగా తేలడంతో బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, అసెంబ్లీలో అఖిలపక్షం ఏకగ్రీవంగా రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్ గారి ఆమోదంతో,పార్లమెంట్లో ఆమోదం పొందుటకు,షెడ్యూల్ 9 లో చేర్చుటకు గాను పంపిన రెండు బిల్లులు పెండింగ్లో ఉండడం చాల బాధాకరమని,పంచాయతీ రాజ్ చట్టం,పురపాలక చట్టాన్ని సవరిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,మరల అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదకై పంపిన ఆర్డినెన్స్ లు పెండింగ్లో ఉండడంతో,సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్లు మించరాధన్న షరతులను,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 ద్వార సవరించి రిజర్వేషన్లను 42 శాతం కల్పిస్తూ,ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని,ఈ రోజు మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన బీసీ జేఏసీ మరియు అఖిలపక్షం నేతల సమావేశంలో బీసీ నేతలు పొలాస నరేందర్,బొజ్జ కనుకయ్యా,రాపెల్లి శ్రీధర్, ఇప్పపూల అజయ్, సిహెచ్.రామస్వామి గౌడ్,బత్తుల మహేందర్,చాకినాల అమర్ తదితరుల ప్రసంగాల్లో అన్నారు. ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పైన,ఎన్నికల నోటిఫికేషన్ పైన ,బీసీ వ్యతిరేకులు పగతో,కుట్రలు పన్ని హైకోర్టులో,సుప్రీం కోర్టులో కేసులు వేయగా,కోర్టులు విచారణ జరిపి జీవో 9 పైన,నోటిఫికేషన్ పైన "స్టే" విధిస్తూ తీర్పు నివ్వడాన్ని నిరసిస్తూ,రాష్ట్ర బీసీ జేఏసి పిలుపు మేరకు అఖిలపక్షం మద్దతుతో రేపు వేములవాడ బందుకు పిలుపు నివ్వడం జరిగిందని,ఇట్టి బందులో బీసీ, జేఏసీ,అఖిలపక్షం నేతలు,అన్ని వర్గాల వారు పాల్గొని రేపటి వేములవాడ బంధు విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. రేపటి బంధుంకు వ్యాపార వర్గాలు, విద్యా సంస్థలు, హోటళ్ళు,సినిమా థియేటర్లు,చిరు వ్యాపారులు బంధు పాటించి ,సహకరించి,బంధును విజయవంతం చేయాలని బీసీ నేతలు,అఖిలపక్షం నేతలు వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీసీ, జేఏసీ,అఖిలపక్షం నేతలు పొలాస నరేందర్,బొజ్జ కనుకయ్య, ఇప్పపూ ల అజయ్,బత్తుల మహేందర్ యాదవ్,రాపెల్లి శ్రీధర్,కొండ కనుకయ్య,రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్,నరాల శేఖర్,నీలం శేఖర్, సిహెచ్.రామస్వామి గౌడ్,వాసం మల్లేష్ యాదవ్, ఇళ్ళందుల వెంకటేష్,నామాల పోశెట్టి,ఉయ్యాల భూమయ్య గౌడ్, పొనిశెట్టి శంకర్, చకినాల అంజయ్య, తూము రాజు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు..

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 17:** రేపు బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లేరేషన్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం అమలు చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని పూర్తి చేశామని,ఈ మేరకు ప్రభుత్వం ఇంటింటి కులగణన సర్వేను పక్కగా చేశామని,అనంతరం శాసనసభలో బీసీ బిల్లులను ఆమోదించామని,లోకల్ బాడీ ఎన్నికల్లో వాటిని అమలు చేసేందుకు ప్రత్యేక జీవో కూడా విడుదల చేశామని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే గవర్నర్,రాష్ట్రపతి దగ్గరికి పంపిన బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మాత్రమే ఉందని దానికోసం కోర్టులో కూడా బలమైన వాదనలు వినిపించామనీ అన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జయహాసిని



**సిద్దిపేట** జిల్లా గజ్వేల్ పోలీస్ కానిస్టేబుల్ పెద్దకోట్ల సంతోష్ కుమార్తె జయహాసిని 69 ఎస్ జీ ఎఫ్ అండర్ 17 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సదర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సిఐ సి హెచ్ ముత్యం రాజు జయ హాసినికి అభినందనలు తెలిపి, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి గజ్వేల్ పేరును నిలబెట్టాలని కోరుతూ క్రీడల్లో ప్రోత్సహించి రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీల్లో ఆడే విధంగా కోచింగ్ ఇచ్చిన జయ హాసిని తండ్రి కానిస్టేబుల్ సంతోష్ ను అభినందించారు

# సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన విప్...





**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (తెలంగాణ సేన)** : సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నాం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేసినం అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగింది కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగింది ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారు బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలి. కోర్టులో న్యాయపరంగా కొట్లాడుతాం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుతున్నాం మాకు పూర్తి ఆశాభావం ఉంది బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లులు వెళితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదు బీసీలకు నోటి కాడికి వచ్చిన బుక్కను లాక్కోవద్దని బిజెపి నాయకులను కోరుతున్నా రాజ్యాంగంలో 50 శాతం క్యాబ్ ఎక్కడా లేదు కోర్టులో సవాలు చేసిన వారు జీఓ 9 జీవోను సవాల్ చేశారు కానీ చట్టాన్ని కాదు. బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధి తో మేం ముందుకు పోతున్నాం బిజెపి నాయకులు కూడా ఆలోచన చేయాలి 18న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి.

# రైతు నేస్తం - 2025 పురస్కారానికి జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న ఎంపిక



**మహబూబాబాద్, జిల్లా తెలంగాణ సేన అక్టోబర్.17** : రైతు నేస్తం - 2025 పురస్కారానికి మహబుబాబాద్ జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న ఎంపిక అయినారని అధికారి నేడు,ఒక,ప్రకటనలో,తెలిపారు.రైతులకు సేవ, నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల విస్తరణ, రైతులు పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, రైతుల విజయ గాథలు మొదలైన విషయాలను తెలియజేస్తూ ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ మొదలైన పంటల విస్తరణకు రైతులకు అవగాహన చేస్తూ, 30 (ముప్పై) వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ చేసినందుకు మరియు ఉద్యాన పంటలు కూడా 10 (పది) వేల ఎకరాల విస్తరణ చేసినందుకు వారి సేవలను గుర్తిస్తూ విస్తరణ విభాగంలో రైతు నేస్తం %-% 2025 పురస్కారానికి జిల్లా ఉద్యాన %ఁ% పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న వారిని,ఎంపిక,చేశారన్నారు.తేదీ: 26.10.2025 ఆదివారం రోజున ఉదయం 11:00 గంటలకు స్వర్ణ భారతి ట్రస్ట్, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్ నందు భారత పూర్వ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా అందుకోనున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మోదీ పర్యటనతో భారీగా ట్రాఫిక్ జామ్..




ఏపీ, తెలంగాణ సరిహద్దుల్లో 20 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు ఏపీలోని కర్నూల్ జిల్లాలో గురువారం ప్రధాని మోదీ పర్యటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఏపీ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలను తనిఖీ చేయడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఏపీ, తెలంగాణ సరిహద్దుల్లో 20 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలుఅలంపూర్ చౌరస్తా, అక్టోబర్ 16 : ఏపీలోని కర్నూల్ జిల్లాలో గురువారం ప్రధాని మోదీపర్యటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఏపీ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలను తనిఖీ చేయడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాదాపు 20 కిలోమీటర్ల మేర అటు ఏపీలోని కర్నూల్ వైపు.. ఇటు తెలంగాణలోని ఉండవెల్లి మండలం పుల్లూరు నుంచి అలంపూర్ చౌరస్తా వరకు హైవే-44పై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.దాదాపు 5 గంటలపాటు వాహనాలు క్యూకట్టాయి. హైదరాబాద్ నుంచి కడప, బెంగళూరు, నంద్యాల, తిరుపతి, అనంతపూర్‌కు వెళ్లే వాహనాలను అలంపూర్ మీదుగా వంతెన ద్వారా ఏపీకి మళ్లించారు. కర్నూల్ వైపు నుంచి వచ్చే వాహనాలను నిలిపివేశారు. తర్వాత రాత్రి వరకు ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. పుల్లూరు నుంచి మానవపాడు మండలం వరకు జాతీయ రహదారిపై వేల సంఖ్యలో ఆటోలు, ట్రాలీ ఆటోలు, లారీలు, బస్సులు బారులుతీరాయి. ప్రయాణికులు, చిన్నపిల్లలకు తాగేందుకు నీళ్లు కూడా దొరకక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చేసేదేమీ లేక కొందరు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి హోటళ్లలో భోజనం, స్నాక్స్ తిని ఆకలి తీర్చుకున్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లకు 156 కోట్లు




రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లకు పోషకాహార పథకం(ఎస్ఎన్‌పీ) కింద సరఫరా చేసిన వస్తువుల బిల్లుల చెల్లింపు కోసం గురువారం ఆర్థికశాఖ రూ.156 కోట్లు విడుదల చేసింది. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లకు పోషకాహార పథకం(ఎస్ఎన్‌పీ) కింద సరఫరా చేసిన వస్తువుల బిల్లుల చెల్లింపు కోసం గురువారం ఆర్థికశాఖ రూ.156 కోట్లు విడుదల చేసింది.మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా సరుకులు, కూరగాయలు, గ్యాస్ సరఫరా, భవనాల అద్దె ఖర్చుల కోసం ఈ నిధులు విడుదల చేసినట్టు తెలిసింది.

## బీ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమల్లో ఏపీ ముందంజ

**రాష్ట్రంలో 1.58 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా**

**జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ నివేదిక 2024-25 వెల్లడి**




పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీపీఎం-జేఏవై), ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్య బీమా పథకాలకు అర్హత పొందిన కుటుంబాలు ఆంధ్రప్రదేశ్‌లో 1.58 కోట్లు ఉన్నాయని జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) వెల్లడించింది.రాష్ట్రంలో ఏబీపీఎం-జేఏవై కింద 78,65,341 కుటుంబాలు ఉంటే ఎన్టీఆర్ వైద్యసేవ కింద 80,30,658 కుటుంబాలు ఉన్నట్లు పేర్కొంది. భోపాల్‌లో నిర్వహించిన పీఎం-జేఏవై, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) జాతీయ సమీక్షలో 2024-25 వార్షిక నివేదికను గురువారం విడుదల చేశారు. ఈ కీలక పథకాల ద్వారా దేశంలో ఆరోగ్యరంగం బలోపేతానికి చేపట్టిన చర్యలు, క్లెయింల నిర్వహణ, లబ్ధిదారుల కవరేజీ, డైనమిక్ ఎంపానల్‌మెంట్, పోర్టబులిటీలో ప్రగతిని ఈ నివేదికలో వివరించారు.పథకం అమల్లో ఏపీ ముందంజ : దేశవ్యాప్తంగా ఏబీపీఎం-జేఏవై పథకాన్ని రాష్ట్రాలు తమ సౌలభ్యం మేరకు అమలు చేసుకునే స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ పథకం అమల్లో రాష్ట్రాల సన్నద్ధత, సామర్థ్యం దృష్టిలో ఉంచుకుని ట్రస్ట్ ఇన్సూరెన్స్, హైబ్రిడ్ మోడళ్లలో ఎంచుకునే అవకాశం ఇచ్చింది. 2025 మార్చి 1 నాటికి 25 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ పద్ధతులు అమలవుతుంటే అత్యధిక రాష్ట్రాలు ఎంచుకున్న ట్రస్ట్ మోడల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో పథకం అమలవుతోందని నివేదికలో వివరించింది.ఏపీలో ఏబీపీఎం-జేఏవై లబ్ధిదారుల్లో 55 శాతం పురుషులు, 45 శాతం మహిళలు ఉన్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్ష జనాభాకు 2018-19లో 99 పడకలు అందుబాటులో ఉంటే 2024-25కి 433 పడకలకు పెరిగినట్లు నివేదిక పేర్కొంది. బీ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమల్లో ఏపీ ముందంజలో ఉన్నట్లు ఎన్‌హెచ్ఏ నివేదిక పేర్కొంది. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ కింద ఆరోగ్య వృత్తి నిపుణులు, ఆరోగ్య సదుపాయాల డిజిటల్ నమోదులో 92 శాతం ప్రగతి సాధించిందని వెల్లడించింది.

**దేశ భద్రతకు ఎన్డీయే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుంది: ఎంపీ పురందేశ్వరి**

దేశంలోని 70 ఏళ్లు పైబడిన వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు గతేడాది కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. 70 ఏళ్లు, ఆపై వయస్సు కలిగిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తూ తీసుకున్నారు. ఈ నిర్ణయం గొప్ప మానవతా దృక్పథంతో కూడుకున్నదని పలువురు ప్రశంసించారు. దీంతో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి కలుగుతుందని సంబంధిత అధికారులు గతంలోనే తెలిపారు. వారి సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందే అవకాశం దక్కుతుందని వెల్లడించారు.

# వాహనదారులూ జర జాగ్రత్త .. పొగమంచుతో పొంచివున్న ప్రమాదాలు



అసలేచలికాలం..ఉష్ణోగ్రతలుకనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈ వాతావరణం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలే కాదు.. వాహన ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. చలికాలంలో తరచుగా పొగ మంచుకారణంగానేప్రమాదాలుజరుగుతుంటాయి.అసలే చలికాలం.. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈ వాతావరణం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలే కాదు.. వాహన ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. చలికాలంలో తరచుగా పొగ మంచు కారణంగానే ప్రమాదాలు జరుగుతుంటాయి.ఈక్రమంలో వాహన చోదకులు తగు జాగ్రత్తలుతీసుకోవాల నినిపుణు లుసూచిస్తున్నారు.ము ఖ్యంగా చలికాలంలో తెల్లవా రుజామున ఎటుచూసినాపొగమంచేకనిపిస్తోంది.దీంతోవాహనదారులకు ఇబ్బందులుతప్పడంలేదు.నిర్లక్ష్యంగా ఉంటేప్రమాదాలబారినపడేఅవకాశం ఉంది.అందువల్ల పొగమంచు కురిసే వేళతగినజాగ్రత్తలుపాటిస్తే మంచిదని సూచిస్తున్నారు.కార్లు,ద్విచక్ర వాహనాలపైవెళ్లేవారుసాధ్యమైనంతవరకుఅర్ధరాత్రి, తెల్లవా రుజాము ప్రయాణాలుమానేయడం మంచిది.మంచుపడుతున్నప్పుడు ఫాగ్‌లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.కొన్ని సమయాల్లోఎదురుగావచ్చే వాహనాలుస్పష్టంగాకనిపించవు. అలాంటప్పుడు అతివేగంతో వాహనం అసలు నడపకూడదు. ఒక్కోసారి రోడ్డుపై పడిన మంచుతో వాహనం జారిపడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. సాధారణంగా బ్రేక్ వేస్తే కనీసం 50 అడుగుల దూరంలో వాహనం ఆగుతుంది. అతి వేగంగా ఉన్నప్పుడు 90 అడుగుల దూరంలో నిలుస్తాయి. అంటే సడన్‌గా బ్రేకులు వేస్తే ఎలాంటి ఉపయోగం ఉండదు. కాబట్టి సాధారణ వేగంలో వాహనాలు నడిపితేనే నియంత్రణ సాధ్యమవుతుంది. ఈ కాలంలో వాహన సామర్థ్యం సరిగా ఉండేలా చూసుకోవాలి. 'వైపర్లు సరిగ్గా పనిచేస్తున్నాయా బ్రేకులు సమస్యల్లేకుండా ఉన్నాయా లేదా' అని చెక్ చేసుకోవాలి? కారులో వెళ్లేటప్పుడు హీటర్ ఉపయోగించాలి. దీనివల్ల ముందు అద్దాలు ఆవిరిపట్టకుండా ఎదుటి వాహనాలను సరిగ్గా గమనించేందుకు వీలు ఉంటుంది.%పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఓవర్‌టేక్ చేయవద్దు. పొగమంచులో దూరాన్ని నిర్ధారించడం కష్టం. కాబట్టి ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం. ముందున్న ఇతర వాహనాల డ్రైవర్లు పరధ్యానంలో ఉంటే ఢీకొనే అవకాశాలు పెరుగుతాయి. మంచు కురుస్తున్న సమయంలో 'లో బీమ్ హెడ్‌లైట్స్'ను ఉపయోగించాలి. హై బీమ్ హెడ్‌లైట్స్ ఆన్ చేస్తే మంచు తుంపర్లు రిఫ్లెక్ట్ అవుతాయి. ఈ కారణంగా ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందిగా మారుతుంది. కాబట్టి మంచు కురిసే సమయంలో టేల్ లైట్, బ్లింకర్స్‌ను ఉపయోగించడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వాహనాలను డ్రైవింగ్ చేసే సమయంలో స్మార్ట్ ఫోన్ వినియోగం, ఎక్కువ సౌండ్‌తో మ్యూజిక్ వినడం లాంటివి చేయకూడదు. వీటివల్ల బయటి శబ్దాలు వినిపించవు. కాబట్టి విండోను కాస్తయినా డౌన్ చేయాలి. దీనివల్ల బయట వాహనాల శబ్దాలు వినిస్తాయి.డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఎదురుగా ఉండే వాహనాల మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ అవతలి వ్యక్తులు సడెన్ బ్రేక్‌లు వేస్తే, వాహనం కంట్రోల్ కావాలంటే కచ్చితంగా గ్యాప్ ఉండాలి. వాహనాల మధ్య గ్యాప్ ఉండకపోతే.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. వాహనాలకు లైట్ ఇండికేటర్స్ సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. రోడ్డు లైన్ మారుతున్న సమయంలో లేదా మలుపులు ఉన్న చోట ఇండికేటర్స్ వేయడం ద్వారా ఇతర వాహనదారులను అలర్ట్ చేయొచ్చు. దీనివల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలను తగ్గించవచ్చు. మంచు కురుస్తున్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకూడదు. ఒకవేళ రోడ్డు పక్కన పార్కింగ్ చేయాల్సి వస్తే ఇండికేటర్స్‌ను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంకుల వద్ద ఆగడం మంచిది.

# నేడు సురేఖ.. రేపు మనమే కావచ్చు.. సురేఖకు మద్దతుగా మంత్రులు

ఈ రోజు మంత్రి సురేఖకు జరిగింది, రేపు తమకు జరగదని గ్యారెంటీ ఏంటని, కాబట్టి అందరం సమష్టిగా ఉండి ముఖ్యమంత్రిని నిలదీద్దామని మంత్రులు ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు అర్ధరాత్రి ఆమె ఇంటికి వెళ్లడం, వారిని సురేఖ కుమార్తె సుస్మిత అడ్డుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖకు అండగా ఉండాలని కొందరు మంత్రులు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ౧ంత్రి ఇంటిపైకే పోలీసులాఅందరం కలిసి సీఎంను నిలదీద్దాంకొండా సురేఖతో మంత్రులుఈ రోజు మంత్రి సురేఖకు జరిగింది, రేపు తమకు జరగదని గ్యారెంటీ ఏంటని, కాబట్టి అందరం సమష్టిగా ఉండి ముఖ్యమంత్రిని నిలదీద్దామని మంత్రులు ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు అర్ధరాత్రి ఆమె ఇంటికి వెళ్లడం, వారిని సురేఖ కుమార్తె సుస్మిత అడ్డుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖకుఅండగాఉండాలని కొందరు మంత్రులు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మినహా దాదాపు మిగిలిన మంత్రులందరూ గురువారం ఉదయం సురేఖకు ఫోన్ చేసి మాట్లాడినట్టు తెలిసింది. మంత్రి ఇంటిపైకి పోలీసులను పంపడం సంప్రదాయం కాదని అన్నట్టు తెలిసింది. తాము అండగా ఉంటామని, బీసీ మంత్రిపై కక్ష కట్టినట్టు వ్యవహరించడం సరికాదని చెప్పినట్టు సమాచారం. ఓఎస్డీ తొలగింపుపై సమాచారం ఇవ్వకపోవడం, తొలగించిన ఆయనను అర్ధరాత్రి అరెస్ట్ చేస్తామనడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని మంత్రులుఅన్నట్టుతెలిసింది.ఇప్పుడదీనినిపట్టించు కోకుంటే ఇది మరింత పెద్దదిఅవుతుందని,మిగిలి మంత్రులకు కూడాఇదేపరిస్థితిఎదురవుతుందనిచెప్పినట్టుసమాచారం.మంత్రుల నుముఖ్యమంత్రే గౌరవించకుండా ఇంటి మీదకుపోలీసులనుపంపడంవల్ల కార్యకర్తలు, ప్రజల్లోకి చెడు సంకేతాలు వెళ్తాయనిఅన్నట్టు తెలిసింది.ప్రభుత్వమే గౌరవించనప్పుడుఉండిఏం లాభం సుమంత్ తమతో దశాబ్దాలుగా ఉన్నారని, తమకు ఇంటి మనిషి లాంటి వ్యక్తి అని తెలిసి కూడా తమకు ఒక్క మాటకూడాచెప్పకుండాతొలగించాని,టాస్క్‌ఫోర్స్‌పోలీసులను అర్ధరాత్రి ఇంటిపైకి పంపించారని మంత్రి కొండా సురేఖ సహచర మంత్రులతో వాపోయినట్టు తెలిసింది. తాను మంత్రినని ప్రభుత్వమే గౌరవించనప్పుడు తాను పదవిలో ఉన్నా, లేకపోయినా ఒకటేనని అన్నట్టు సమాచారం. బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు మంత్రివర్గంలో స్వేచ్ఛ లేకుండా పోయిందని వాపోయినట్టు తెలిసింది.రేవంత్, పొంగులేటి పేషీల్లో ఏమీ జరగడం లేదా?కీలక మంత్రి ఒకరు కొండా సురేఖతో మాట్లాడుతూ సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డి పేషీలోనే వసూల్ రాజాలున్నారని, సీఎం ప్రధాన



అనుచరుడిగా ఉన్న ఉదయ్‌సింహాపై అనేక ఆరోపణలున్నాయని, సీఎం పేరు చెప్పి ఆయన అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని చెప్పినట్టు తెలిసింది. సీఎం చుట్టూ ఉన్న ఫహీంఖురేషీ, రోహిన్‌రెడ్డి, ఏవీరెడ్డి, అజిత్‌రెడ్డి ఇలా అనేకమందిపై అరోపణలు వచ్చినా పట్టించుకోవడం లేదని, కానీ కొండా సురేఖ వద్ద ఓఎస్డీగా పనిచేస్తున్న వ్యక్తిని తొలగించి, కేసులు పెట్టి వేధించాలనుకోవడం సరికాదని చెప్పినట్టు సమాచారం.

# ఆ స్టేషన్లు చేరాలంటే బస్సులు మారాల్సిందే

**ప్రయాణికుల అవస్థలు అన్నీఇన్నీ కావు!**

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ల్లో అభివృద్ధి పనులు**

**రైల్వే టెర్మినల్ల మార్పులతో ప్రయాణికుల ఇబ్బందులు**

**ఈ మూడు రైళ్లకు ప్రధాన డిమాండ్**

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగా కొన్ని రైళ్ల టెర్మినల్లను మార్పులు చేశారు. దీంతో ప్రయాణికులు రెండు లేదా మూడు స్టేషన్లను కలుపుతూ గమ్యం చేరుకునేలా నైట్ హాల్టింగ్ కల్పిస్తే సమస్య పరిష్కారమ వుతుందని ప్రయాణికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే అధికారులు అనేక రైళ్లను సికింద్రాబాద్‌కు బదులుగా చర్లపల్లి, కాచిగూడ, నాంపల్లి, మల్కాజ్‌గిరి ఇతర టెర్మినల్స్‌కు తాత్కాలికంగా మళ్లించారు. దీంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి.చర్లపల్లి నుంచి ప్రారంభిస్తే : మల్కాజిగిరి నుంచి కర్నూల్‌కు నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు వందల సంఖ్యలో ఉన్నారు. అయితే గతంలో వీరంతా ఉదయాన్నే సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్లి అక్కడి నుంచి కర్నూల్, ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చేవారు ఎక్కువగా ఉండేవారు. రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి నేపథ్యంలో తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను ఇటీవల కాచిగూడ స్టేషన్‌కు మార్చారు.స్టేషన్ వెళ్లడానికి బస్సులు ఎక్కాల్సిందేనా :




మల్కాజిగిరి నుంచి నేరుగా కాచిగూడ చేరుకునేందుకు ఉదయాన్నే ప్యాసింజర్?, ఎంఎంటీఎస్ రైళ్లు లేకపోవడంతో వీరంతా సికింద్రాబాద్‌కు, అక్కడి నుంచి కాచిగూడకు 2 బస్సులు మారాల్సి వస్తోంది. ఇలా రోజు 15 కిలోమీటర్ల ప్రయాణానికి బస్సుల్లో రూ.80, ఆటోలో అయితే రూ.200 ఖర్చవుతోంది. వాస్తవానికి కాచిగూడ నుంచి కర్నూల్‌కు రైల్లో ప్రయాణించడానికయ్యే ఖర్చు రూ.90 మాత్రమే అని ప్రయాణికులు వాపోతున్నారు.మరి కొంతమంది సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారివీ ఇవే ఇబ్బందులు ఉన్నాయి. రాత్రి 8 గంటలకు తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ కాచిగూడకు చేరుకుంటే, అక్కడ పార్కింగ్? స్థలం లేకపోవడంతో బొల్లారం స్టేషన్‌కు పంపి అక్కడి నుంచి ఉదయం రైలును ప్రారంభిస్తున్నారు. దీనికి బదులుగా చర్లపల్లిలో నైట్ హాల్టింగ్? ఇవ్వడం ద్వారా సికింద్రాబాద్ స్టేషన్‌లోకి వెళ్లకుండా నేరుగా కాచిగూడకు పంపొచ్చు. ఎక్కువ సంఖ్యలో ఉప్పల్?, ఎల్బీనగర్, ఈసీఎల్ ప్రాంతాల నుంచి ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుంది. దీంతో మధ్యలో ఉండే స్టేషన్లలో ఇతర ప్రయాణికులు ఎక్కే అవకాశమూ ఉంది.

**మూడు రైళ్లకు ప్రధాన డిమాండ్ :** కాచిగూడ స్టేషన్ నుంచి తెల్లవారుజామున, రాత్రివేళల్లో బయల్దేరే రైళ్లను అందుకోవడానికి ప్రయాస తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఉదయం 5.45 గంటలకు బయల్దేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్?, సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే బెంగళూరు, తిరుపతి వెళ్లే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు డిమాండ్ ఉంది. వీటికి అందుబాటులో ఉండేలా ఎంఎంటీఎస్ రైళ్లను నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

**నైట్ హాల్టింగ్‌తో ప్రయోజనాలు :** ఈ మూడు స్టేషన్లు నగరంలో ప్రధానమైన ప్రాంతాల్లో ఉండటంతో మెట్రో, ఎంఎంటీఎస్?, సిటీ బస్సులతో మంచి అనుసంధానం కలిగి ఉన్నాయి. దీంతో ప్రయాణికులు కేవలం ఒకే బస్సు లేదా మెట్రో మార్గం ద్వారా తమ గమ్యాన్ని చేరుకోవచ్చు. అలాగే టెర్మినల్‌పై రద్దీ ఒత్తిడి తగ్గుతుంది. ఇంకా సుదూర ప్రాంతాల్లోని స్టేషన్లకు వెళ్లడానికి అయ్యే అధిక రవాణా ఖర్చు, సమయం ఆదా అవుతుంది.

# కేవలం 20 నెలల్లోనే రూ.1000 కోట్లు కొట్టేశారు

**ఎక్కడో కాదు మన తెలంగాణలోనే**


**స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో భారీ మోసాలు**

**20 నెలల్లో రూ.1000 కోట్లు నష్టం**

**అధిక లాభాలు వస్తాయనే ఆశతో డబ్బులు పెట్టి**

**పోగొట్టుకుంటున్న వారే ఎక్కువ!**

ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా ప్రభావం చిన్నాపెద్దా అందరిపై పడుతోంది. స్మార్ట్‌ఫోన్ పక్కన లేనిదే నిద్రపోరు! ఉదయం ఫోన్‌తోనే నిద్రలేస్తారు. ఈ వీక్‌నెస్‌నే ఆసరాగా తీసుకుంటున్న సైబర్ నేరగాళ్లు, వారిని నమ్మించి బుట్టలో వేయడానికి ఎన్నో కుయుక్తులు పన్నుతున్నారు. ఈ క్రమంలో వాట్సప్?, ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తుల మాటలు నమ్మి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన వాళ్లూ ఉన్నారు రూ.లక్షకు రూ.10 లక్షల లాభం వస్తుందని ఆశపెడితే నమ్మేసేవాళ్లూ ఉన్నారు కొందరైతే కనీసం ఆరా తీయకుండా రూ.కోట్లు సమర్పించుకుంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో రాష్ట్రంలో భారీ మోసాలకు పాల్పడుతున్నారు.



ఇలాంటి మోసాలు 2024లో 5,359 కేసులు కాగా, ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి 4,304 కేసులు నమోదు అయ్యాయి. మొత్తంగా ఇరవై నెలల్లో దాదాపు రూ.1000 కోట్ల మేర నష్టపోయారు. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో ఈ తరహా మోసాలు అధిక శాతం నమోదవుతున్నాయి. ఇవి ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నాయి.

**ఆన్‌లైన్‌లో పరిచయంతోనే :** సైబర్ నేరగాళ్లు ప్రధానంగా సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు, ఆన్‌లైన్‌లో ప్రకటనలతో ఈ తరహా మోసాలు చేస్తున్నారు. ట్రేడింగ్‌లో సలహాలు ఇస్తామంటూ వాట్సప్ వంటి గ్రూపుల్లో చేరుస్తున్నారు. ఈ గ్రూపుల్లో అప్పటికే ఉన్నవారంతా తాము రెట్టింపు లాభం సంపాదించామంటూ నకిలీ స్క్రీన్‌షాట్లను పోస్టు చేస్తుంటారు. ఇది నమ్మి కొందరు ముందుగా రూ.వేలల్లో పెట్టుబడి పెడతారు. అప్పుడు వారికి రెండు, మూడింతలు లాభాలు ఇస్తున్నారు. ఆ తర్వాత రూ.కోట్లలో పెట్టుబడి పెట్టించి మోసాలు చేస్తున్నారు. ఇలా హైదరాబాద్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి రూ.45 వేల పెట్టుబడికి రూ.8,600 లాభం రావడాన్ని నమ్మి, 65 రోజుల్లో రూ.7.11 కోట్లు బదిలీ చేసి మోసపోయాడు.

**వలపు వలకు చిక్కి విలవిల :** మరోవైపు హనీట్రాప్ చేసీ డబ్బు కొట్టేస్తున్నారు. యువతుల పేర్లతో నకిలీ ప్రొఫైళ్లు తయారు చేసి సందేశాలు పంపిస్తున్నారు. ఎవరైనా నమ్మి వాటికి బదులిస్తే తియ్యటి మాటలతో ముగ్గులోకి దించుతున్నారు. తాను ట్రేడింగ్? చేస్తున్నట్లు నమ్మించి వేగంగా సంపాదించడానికి మార్గమంటూ నకిలీ వెబ్‌సైట్?, యాప్ లింకులు పంపిస్తున్నారు. ఇది నిజమేనని భావించి ఎక్కువ మంది మోసపోయి పెట్టుబడులు పెడుతున్నారు.

# కీళ్ల వాపుతో బాధపడుతున్నారా

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవేనట!**

**మోకాలి నొప్పులతో ఇబ్బందిపడుతున్నారా**

**పలు జాగ్రత్తలు సూచిస్తున్న నిపుణులు !**



కూర్చోవటం, లేవటం, నడవటం, పరుగెత్తటం, మెట్లు ఎక్కటం, వస్తువులు పట్టుకోవడం వంటి పనులన్నీ తేలికగా చేస్తున్నామంటే అంతా కీళ్ల చలవే. ఇవి ఎముకలు ఒకదాంతో మరోటి రాసుకోకుండా ఉండటం వల్ల మనం హాయిగా కదలగలుగుతున్నాం. కానీ, ప్రస్తుతం చాలా మంది ఆర్థరైటిస్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వృద్ధుల కీళ్లను కలుక్కుమనిపించే ఆస్టియో ఆర్థరైటిస్ దగ్గరి నుంచి చిన్నవయసులో వేళ్లను కట్టిడి చేసే రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఈ క్రమంలో డయాబెటిస్, అధిక రక్తపోటు మాదిరిగా ఇదీ దీర్ఘకాల సమస్య కావటం గమనార్హం. దీన్ని పూర్తిగా నయం చేయలేం కానీ, నియంత్రణలో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరీ ముదిరితే మోకాలు మార్పిడితో శాశ్వతంగానూ పరిష్కరించుకోవచ్చని అంటున్నారు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!మోకాళ్లు, మోచేతులు, భుజాలు, తుంటి, వేళ్ల వంటి భాగాల్లో ఎముకలు కలిసే చోట, మధ్యలో కార్టిలేజ్ (మృదులాస్థి) ఉంటుంది. మందంగా, దృఢంగా ఉండే ఇది కుషన్‌లాగా పనిచేస్తూ ఎముకలు ఒకదాంతో మరోటి రుద్దుకోకుండా కాపాడుతుందని డా. టి. దశరథరామ రెడ్డి చెబుతున్నారు. దీనికి తోడుగా మృదులాస్థి వంటి చుట్టుపక్కల కణజాలాలకు పోషకాలు అందించే సైనోవియల్ ఫ్లూయిడ్ (జిగురుద్రవమూ) కీళ్లు ఒరుసుకుపోకుండా చూస్తుందని తెలియజేస్తున్నారు. ఇవి దెబ్బతినటమే ఆర్థ్రయిటిస్‌కు దారితీస్తుందని అధ్యయనం పేర్కొంది.

**చికిత్స ఏంటి :** సాధారణంగా కీళ్లనొప్పి వస్తే, చాలా మంది మాత్రలేసుకొని అదే తగ్గిపోతుందిలే అని అనుకుంటుంటారు. కానీ, ఆర్థరైటిస్ నయమయ్యేది కాదని డా.దశరథరామ రెడ్డి అంటున్నారు. ఎందుకంటే, ఒకసారి మృదులాస్థి దెబ్బతింటే తిరిగి మామూలు స్థితికి రావటం అసాధ్యమని, కానీ నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. అయితే, ముందుగా ఏ రకం ఆర్థరైటిసో గుర్తించాలని తెలియజేస్తున్నారు. మన దగ్గర వయసు మీద పడుతున్న కొద్దీ కీళ్లు అరగటం, కీళ్లవాతం ఎక్కువని వివరిస్తున్నారు. కీళ్లవాతానికి చికిత్స తీసుకుంటే నొప్పి తగ్గుతుందని, కీళ్లు అరిగితే రకరకాల మందులు, చికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు.

**మానసికంగా ఆరోగ్యంగా ఉండాలనుకుంటున్నారా - ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న నిపుణులు!**

**మందులు :** నొప్పి మామూలుగా ఉంటే పారాసిటమాల్, ఎన్ఎస్ఏఐడీ రకానికి చెందిన ఐబూప్రోఫెన్ వంటి నొప్పి మాత్రలతోనే ఉపశమనం కలుగుతుందని డా. దశరథరామ రెడ్డి చెబుతున్నారు. అయితే, నొప్పి మాత్రలను ఎక్కువగా వాడితే కిడ్నీలు, కాలేయం దెబ్బతినే ప్రమాదముందని, కొన్ని మాత్రలతో బరువూ పెరగొచ్చని హెచ్చరిస్తున్నారు. దీంతో నొప్పి మరింత ఎక్కువవుతుందని తెలియజేస్తున్నారు.మృదులాస్థి త్వరగా అరగకుండా చూసే గ్లూకోజమైన్, కొల్లాజెన్ పెప్టైడ్ మాత్రలు, కుర్క్యుమిన్, రోజ్‌హిప్ పువ్వు సారం, కోడిగుడ్డు సొన మెంబ్రేన్‌తో చేసిన మందులూ ఉన్నాయని డా. దశరథరామ రెడ్డి చెబుతున్నారు. కాకపోతే ఇవి తొలినాళ్లలోనే బాగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు.

**వేడి కాపుతోనూ ఉపశమనం లభిస్తుందని సూచిస్తున్నారు.**


కీలులోకి ఇచ్చే ల్యూబ్రికెంట్, స్టిరాయిడ్ ఇంజెక్షన్లూ ఉన్నాయని, వీటిని అదేపనిగా తీసుకోవద్దని వివరిస్తున్నారు. వీటితో దీర్ఘకాలంలో కీలు కుళ్లిపోయే ప్రమాదముందని, మున్ముందు శస్త్రచికిత్స చేయటానికీ అనువుగానూ ఉండకపోవచ్చని అంటున్నారు.

**వ్యాయామాలు :** కండర బంధనాలు, తొడ కండరాలు బలోపేతం కావటానికి తోడ్పడే వ్యాయామాలు మేలు చేస్తాయని సలహా ఇస్తున్నారు. అంతేకాకుండా, అల్ట్రాసౌండ్, ఐఎఫ్‌టీ వంటి ఫిజియోథెరపీ పద్ధతులూ ఉన్నాయంటున్నారు. మోకాళ్ల వాపు తీవ్రమై, ఇతరత్రా చికిత్సలేవీ పనిచేయనప్పుడు టోటల్ నీ రిప్లేస్‌మెంట్ ఒక్కటే పరిష్కారం. మెడిసిన్ పనిచేయనప్పుడు, ఒకవేళ వేసుకున్నా కొద్దిసేపే ఉపశమనం కలుగుతున్నప్పుడు, నడవటానికి చాలా కష్టపడు తున్నప్పుడు, కుర్చీకే పరిమితమైనప్పుడు మోకాలి మార్పిడిని సూచిస్తాం. ఇందులో మోకాలు మీద 7-10 సెం.మీ కోత పెట్టి పాడైన మృదులాస్థి, ఎముకను తీసేస్తాం. దాని స్థానంలో లోహం, ప్లాస్టిక్ భాగాలతో కూడిన కృత్రిమ మోకాలును అమర్చి, సిమెంట్‌తో అతికిస్తాం. ఇది సహజ కీలు మాదిరిగానే పనిచేస్తుంది- డా. దశరథరామ రెడ్డి, చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్

**మోకాలి మార్పిడి అనంతరం :** ఆపరేషన్ చేసిన 24 గంటల తర్వాత అంతా బాగుంటే ముందు కూర్చోబెడతారని డా. దశరథరామ రెడ్డి అంటున్నారు. కొన్ని వ్యాయామాలతో మోకాలు సర్దుకునేలా సిద్ధం చేస్తారని, అప్పుడు కాస్త నొప్పి కలుగుతుందని చెబుతున్నారు. నొప్పి తగ్గాక వాకర్ సాయంతో నడిపిస్తారని తెలియజేస్తున్నారు. ఆసుపత్రిలో రెండు నుంచి మూడు రోజులుంటే సరిపోతుందని పేర్కొంటున్నారు. ఆపరేషన్ జరిగిన తర్వాత 6 నుంచి 8 వారాల్లో మామూలుగా పనులు చేసుకోవచ్చని వివరిస్తున్నారు.

**జాగ్రత్తలు అవసరం :** మోకాళ్లు దెబ్బతినకుండా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిదంటున్నారు నిపుణులు. ఇవి నొప్పితో బాధపడుతున్నవారికీ మేలు చేస్తాయని సూచిస్తున్నారు.అతిగా వ్యాయామం, శక్తికి మించిన పనులు చేయవద్దు. ట్రెడ్‌మీల్‌పై నడవటం, పరుగెత్తటం, మెట్లు, గుట్టలు, కొండలు ఎక్కటం వల్ల శరీర సామర్థ్యం పెరుగుతుంది, కానీ మోకాళ్లు అరిగిపోయే ప్రమాదం ఉంది. మోకాళ్ల నొప్పులు మొదలైనట్టు గుర్తించగానే ఇలాంటి పనులు ఆపాలని.. బలవంతంగా చేయొద్దని అంటున్నారు.కింద కూర్చోవడం, బాసింపట్టు వేసుకోవడం, మెత్తటి సోఫా వాడడం లాంటివి చేయవద్దు.ర్యాంపులు, మెట్లు నెమ్మదిగా ఎక్కి, దిగాలి.ఒబెసిటీని తగ్గించుకోవాలి.ఆర్థ్రయిటిస్ 33% వరకూ వంశపారంపర్యంగా రావొచ్చు. కాబట్టి, తల్లిదండ్రులకు ఈ సమస్య ఉన్నట్టయితే ముందుగానే డాక్టర్‌ను సంప్రదించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.రోజుకు కనీసం 30 నిమిషాల పాటు శరీరానికి ఎండ తగిలేలా చూసుకోవాలి.గౌట్, కీళ్లవాతం, సోరియాసిస్ వంటి సమస్యలు ఉన్నట్లైతే మందులు వాడుతూ, నియంత్రణలో ఉంచుకోవాలి.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ప్రశాంతమైన నిద్ర కావాలా




సంపూర్ణ ఆరోగ్యానికి కంటి నిండా నిద్రపోవడం చాలా ముఖ్యం. అయితే తీరిక లేని పనులు, నైట్ షిఫ్టులు, జీవనశైలిలో మనం చేసే కొన్ని పొరపాట్లతో పాటు నిద్ర గురించి ఉండే కొన్ని అపోహలు మనల్ని సుఖ నిద్రకు దూరం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో శారీరకంగా, మానసికంగా పలు అనారోగ్య సమస్యలు చుట్టుముడుతుంటాయని పేర్కొంటున్నారు. అలా జరగకూడదంటే, నిద్ర గురించి ఉండే కొన్ని అపోహలు, వాటి వెనకున్న వాస్తవాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!సగటు మనిషి జీవితకాలంలో 1/3 వంతుల సమయాన్ని నిద్రకే కేటాయిస్తామంటున్నారు నిపుణులు. అయితే, మన జీవనశైలిలోని కొన్ని మార్పులు, తెలిసో, తెలియకో చేసే కొన్ని పొరపాట్ల కారణంగా నిద్రకు తీవ్ర ఆటంకం కలుగుతోందని చెబుతున్నారు. దీని ప్రభావం మన రోజువారీ పనులు, ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోందని హెచ్చరిస్తున్నారు. మరికొందరిలో నిద్ర గురించి ఉండే కొన్ని అపోహలు వారిని ప్రశాంతమైన నిద్రకు దూరం చేస్తున్నాయంటున్నారు. అందుకే వాటిని తొలగించుకోవడం చాలా ముఖ్యం అని వివరిస్తున్నారు.పెద్దలకు ఐదు గంటల నిద్ర చాలు : ఇది పూర్తిగా అపోహేనని, చాలా మందిలో నెలకొన్న ఈ భావనే వారిలో నిద్రలేమికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, డిప్రెషన్ వంటి లేనిపోని అనారోగ్యాలకు దారితీస్తుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో పెద్దలు కూడా రాత్రుళ్లు ఏడు నుంచి తొమ్మిది గంటల పాటు నిద్ర పోవాలని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధ్యయనం పేర్కొంది.పడుకునే ముందు మద్యం తాగడం : రాత్రిపూట మద్యం తాగితే మంచి నిద్ర పడుతుందని కొంతమంది అనుకుంటారు. కానీ, దీంతో ముంచుకొచ్చే మత్తు తాత్కాలికమే అంటున్నారు నిపుణులు. మద్యం మొదట్లో మత్తును కలిగించినా, ఆ తర్వాత నిద్రకు ఆటంకం కలిగిస్తుందని పేర్కొన్నారు. అధిక మొత్తంలో మద్యం సేవించే వ్యక్తుల్లో నిద్ర నాణ్యత తక్కువగా ఉంటుందని అధ్యయనం పేర్కొంది.

# కాఫీ తాగడానికే కాదండోయ్ ఇలా తలస్నానం చేస్తే

# తెల్లజుట్టు నల్లగా మారి పొడుగ్గా పెరుగుతుందట..

జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. కాఫీ మంచి సౌందర్య సాధనంగా పనిచేస్తుంది. అందాన్ని కాపాడడంలో కాఫీ కీ రోల్ పోషిస్తుంది. కాఫీని వాడడం వల్ల చర్మానికి, జుట్టుకి ఎంతో మేలు చేస్తుంది. కాఫీ మిశ్రమంతో జుట్టు బలంగా, మెరుస్తూ ఉండేలా చేసుకోవచ్చు.. అదేలాగంటే కాఫీ పౌడర్ తో చేసిన హెయిర్ మాస్క్ కురులకు మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. జుట్టు సంరక్షణలో కాఫీని వాడేందుకు మరో పద్ధతి కూడా ఉంది. ఇందుకోసం ఒక గిన్నెలో కప్పు పెరుగు, చెంచా కాఫీపొడి, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూర్తిగా పట్టించాలి. తలంతట పూర్తిగా అప్లై చేసిన అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ ప్యాక్‌తో జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేసి కేశాలకు మృదువు, మెరుపును తెస్తుంది. మరోక పద్ధతిలో ఒక స్పూన్ కాఫీ పొడి, మయోనైజ్, గ్లిజరిన్ తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ






మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి శిరోజాల చివర్ల వరకు స్మూత్‌గా అప్లై చేసుకోవాలి. సుమారు అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఆరనిచ్చి తక్కువ గాఢత కలిగిన షాంపుతో స్నానం చేస్తే చాలు. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, శిరోజాలు చిట్లకుండా సంరక్షిస్తుంది.

**రూ.51 కోట్ల విలువైన బంగారు టాయిలెట్ చోరీ.. దొంగకు ప్రత్యేక శిక్ష!**

కాఫీ తో మరో పద్ధతిలో కూడా హెయిర్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక స్పూన్ కాఫీ పొడికి రెండు విటమిన్ ఈ క్యాప్సుల్స్ కలిపి తలంతటా రాసి అరగంట ఆరనివ్వాలి. ఆ తరువాత గోరు వెచ్చని నీటితో వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా తరచూ ఇలా చేస్తూ ఉంటే.. కొద్దిరోజుల్లోనే నల్లటి ఒత్తైన జుట్టు మీ సొంతమవుతుంది.

# ఒంట్లో కొలెస్ట్రాల్ మాయం చేసే బ్లాక్ చాక్లెట్.. మ్యాజిక్ తెలిస్తే





బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది చాక్లెట్స్ అంటే దాదాపు అందరికీ ఇష్టమే.. అయితే, చాక్లెట్స్‌లో డార్క్ చాక్లెట్ తినడం వల్ల కలిగే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందుకే చాలా మంది తరచూ డార్క్ చాక్లెట్స్ తింటుంటారు. డార్క్ చాక్లెట్లలో ఉండే కోక్ శరీరానికి చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా రక్తపోటును తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు బాగా ఉపయోగపడతాయి. బ్లాక్ చాక్లెట్లో దీ, జు, ఖ% విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఎండార్ఫిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి. ఎండార్ఫిన్ ఒత్తడి వల్ల దుష్ప్రభావాలను తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరానికి చాలా ముఖ్యం. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఇన్సులెన్స్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. అయితే, బ్లాక్ చాక్లెట్స్ తినటం వల్ల కూడా అంతే ఆరోగ్యం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్లాక్ చాక్లెట్ లో ప్రత్యేకమైన కెఫీన్ ఉంటుంది. ఇది ఎంతగానో శరీరానికి సహాయపడుతుంది. ప్రతిరోజు బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా సులభంగా తగ్గిపోతాయి. బ్లాక్ చాక్లెట్‌లో లభించే పొటాషియం గుండెకు కూడా ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కూడా బ్లాక్ చాక్లెట్ రక్షిస్తుంది. బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్..

# ఏది బెస్ట్ ఇది తెలిస్తే మీ అభిప్రాయం మార్చుకుంటారు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్బన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్బన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

**పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?**

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది. అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన క్యారెట్‌లకు కొద్దిగా నెయ్యి లేదా నూనెను జోడించమని కూడా ఆయన సిఫార్సు చేస్తున్నారు.

**క్యారెట్ వివాదంపై నెటిజన్ల స్పందన**

ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు. మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

**పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?**

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి.



పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు. చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..! నమ్మలేని లాభాలు





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి వంటి వివరాలు నిపుణుల మాటల్లో మీకోసం.. పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (%ాజఖీూా%) ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

## నిధుల వేటలో హైదరాబాదీ స్టార్టప్




హైదారాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ జెహ్ ఏరోస్పేస్.. సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్‌లో 11 మిలి%నిధుల వేటలో హైదరాబాదీ స్టార్టప్11 మిలియన్ డాలర్లను సమీకరించిన జెహ్ ఏరోస్పేస్ముంబై, ఆగస్టు 5 : హైదారాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ జెహ్ ఏరోస్పేస్.. సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్‌లో 11 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించినట్టు మంగళవారం తెలియజేసింది. ఎలివేషన్ క్యాపిటల్, జనరల్ క్యాటలిస్ట్‌ల నుంచి సేకరించిన ఈ నిధులతో తయారీ సామర్థ్యం, కార్యకలాపాల విస్తరణ చేపట్టనున్నట్టు స్పష్టం చేసింది.గత నెల్లోనే ఇందులో ఇండిగో పెట్టుబడులు పెట్టిన విషయం తెలిసిందే. కాగా, విశాల్ సంఘ్వీ, వెంకటేశ్ ముద్రగళ్ల ఈ సంస్థను స్థాపించారు

## టాటా క్యాపిటల్ మెగా ఐపీవో





బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్.. దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధమవుతున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద రూ.17,200 కోట్ల మెగా ఐపీవో కోసం అప్‌డేట్ చేసిన డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది. వీటి ప్రకారం మొత్తం 47.58 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనున్నారు. డ్రాఫ్ట్ పేపర్స్ దాఖలురూ.17,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంన్యూఢిల్లీ, ఆగస్టు 5 : బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్.. దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధమవుతున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద రూ.17,200 కోట్ల మెగా ఐపీవో కోసం అప్‌డేట్ చేసిన డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది. వీటి ప్రకారం మొత్తం 47.58 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనున్నారుఇందులో 21 కోట్ల ఈక్విటీ షేర్లు ఫ్రెష్ ఇష్యూగా, 26.58 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)గా రానున్నాయి. కాగా, ఓఎఫ్ఎస్‌లో టాటా సన్స్ ద్వారానే 23 కోట్ల షేర్లు సేల్‌కు వస్తున్నాయి. అలాగే ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) 3.58 కోట్ల షేర్లను అమ్మేయనున్నది.

## విండోస్ 10 యూజర్లకు మైక్రోసాఫ్ట్ గుడ్‌న్యూస్.. ఇలా చేస్తే మరో ఏడాది అప్‌డేట్స్..!




10ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. విండోస్ 10ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఇకపై ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. అయితే, ఇప్పటికప్పుడు యూజర్లు అందరూ భయపడాల్సిన అవసరమేమీ లేదు. సాధారణ ట్రిక్‌తో సంవత్సరం పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందే అవకాశం ఉన్నది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10 యూజర్ల కోసం ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ాావఎఙబతీఙఎ పేరుతో ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.ఇప్పటికప్పుడు విండోస్ 11 ఆపరేటింగ్ సిస్టమ్‌కి మారకుండా, హార్డ్‌వేర్ సపోర్ట్ చేయని యూజర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోగ్రామ్‌ను తీసుకు వచ్చింది. వినియోగదారులు ఇందులో వినియోగదారులు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందుతారు. అయితే, కొత్త ఫీచర్లు, టెక్ సపోర్ట్ మాత్రం ఉండదు. అయితే, ఈ సేవలను పొందేందుకు యూజర్లు 30 డాలర్లు (రూ.2500) ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. పీసీ బ్యాకప్ చేసి ఉంటే.. మైక్రోసాఫ్ట్ రివార్డ్ పాయింట్లు ఉంటే ఈ సేవలను మాత్రం ఉచితంగా పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మీరు వాడుతున్న విండోస్ 10 సిస్టమ్ వాడుతున్న అందరికీ మైక్రోసాఫ్ట్ ఉచితంగానే విండోస్ 11 ఉచితంగా ఇన్‌స్టాల్ చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నది. 10 ఓఎస్‌ను కొనసాగించాలనుకునే వారికి ఈఎస్‌యూ (%జుూఖ%) తీసుకోవచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు

## పాత స్టాక్‌కు కొత్త ఎమ్మార్పీ తయారీదారుల




వద్ద ఉన్న పాత స్టాక్‌కు గరిష్ఠ రిటైల్ ధరను సవరించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దీంతో కొనుగోలుదారులు కొత్త స్టాక్ వచ్చేంత వరకు వేచి చూడకుండా, పాత స్టాక్‌కు మారిన ధరతో కొనుగోలు చేయడానికి వీలుంటుంది. పాత స్టాక్‌కు కొత్త ఎమ్మార్పీ తయారీదారుల వద్ద ఉన్న పాత స్టాక్‌కు గరిష్ఠ రిటైల్ ధరను సవరించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దీంతో కొనుగోలుదారులు కొత్త స్టాక్ వచ్చేంత వరకు వేచి చూడకుండా, పాత స్టాక్‌కు మారిన ధరతో కొనుగోలు చేయడానికి వీలుంటుంది.ంతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనం కలుగనున్నది. జీఎస్టీ రేట్లను రెండింటికి కుదించిన నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న వస్తువులపై జీఎస్టీ తగ్గే అవకాశాలు ఉండటంతో వీటి వల్ల కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు బదలాయించనున్నారు. ఈ నెల 22 నుంచి మారిన జీఎస్టీ స్లాబుల ప్రకారం కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి

# తమిళనాడుకు తరలిన ఫాక్స్‌కాన్!.. తెలంగాణలో విస్తరణకు మొగ్గుచూపని తైవాన్ కంపెనీ

'దేశంలో పెట్టుబడుల గమ్యస్థానం తెలంగాణ' అనే ప్రభ క్రమంగా మసకబారుతున్నది. ఒకప్పుడు భారత్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఏ విదేశీ సంస్థ ముందుకొచ్చినా తొలుత తెలంగాణను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే.. ఇతర రాష్ట్రాలతో చర్చలు జరపడం ఆనవాయితీ అంటే అతిశయోక్తి కాదు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పరిస్థితి మారిందియాజమాన్యాన్ని ఒప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం 'దేశంలో పెట్టుబడుల గమ్యస్థానం . ఇందుకు ఫాక్స్‌కాన్ సంస్థే (%ఖీశీఇ-ఎశీఅఅ%)తాజా ఉదాహరణ. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తరలివచ్చిన ఈ తైవాన్ కంపెనీ.. ఇప్పుడు విస్తరణ కోసం తమిళనాడును ఎంచుకున్నది. రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. అయితే తెలంగాణలోనే అదనపు పెట్టుబడులు పెట్టేలా కంపెనీని ఒప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం కావడం వల్లే ఇలా జరిగిందని పరిశ్రమ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడుల గమ్యస్థానంగా మారగా.. ఇప్పుడు ప్రముఖ కంపెనీలు ఇతర రాష్ట్రాలవైపు మళ్లుతున్నాయని చర్చ జరుగుతున్నది. ఇప్పటికే కేన్స్ టెక్నాలజీస్ వంటి పలు దిగ్గజ కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయిన సంగతి తెలిసిందే.కనీసం చర్చలకూ రాలేదు..తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఫాక్స్‌కాన్ (హోన్ హై టెక్నాలజీ గ్రూపు) ప్రఖ్యాత యాపిల్ ఐఫోన్ల తయారీని చేపడుతున్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మార్చి 2023లో తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ లియు స్వయంగా వచ్చి, అప్పటి సీఎం కేసీఆర్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం నాటి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో సుమారు రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు




చేసేందుకు కంపెనీ ముందుకొచ్చింది. ఒప్పందం ప్రకారం అప్పుడే ప్రభుత్వం ఫాక్స్‌కాన్‌కు రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో 186.7 ఎకరాలు కేటాయించింది. దీంతో గత ఏడాది నుంచి ఫాక్స్‌కాన్ సంస్థ యాపిల్ ఎయిర్‌పాడ్స్ ఉత్పత్తి ప్రారంభించింది. నిజానికి రాష్ట్రంలో దశలవారీగా కార్యకలాపాలను విస్తరిస్తామని అప్పట్లో సంస్థ ప్రకటించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.ఫాక్స్‌కాన్ సంస్థ తమ కంపెనీ విస్తరణ కోసం తెలంగాణను పక్కనబెట్టి ఇతర రాష్ట్రాల్లో ప్రయత్నాలు ప్రారంభించింది. మొదట కర్నాటక సీఎంతో చర్చలు జరిపినా విఫలమయ్యాయి. ఆ తర్వాత తమిళనాడు ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఒప్పందం చేసుకున్నది. అయితే తెలంగాణ ప్రభుత్వంతో కనీసం చర్చలు కూడా జరపకపోవడం పరిశ్రమ వర్గాలను విస్మయానికి గురిచేస్తున్నది. మన రాష్ట్రంలో విస్తరణకు అవకాశాలున్నా తమిళనాడులో డిస్‌ప్లే మాడ్యూల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ.15వేల కోట్ల తో ముందుకెళ్లడం గమనార్హం. ఇందులో సుమారు 14వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇదిలావుంటే ఫాక్స్‌కాన్ తాజా పెట్టుబడుల వ్యవహారంపై హైడ్రామా నడుస్తున్నది. తమిళనాడు ముఖ్యమంత్రి రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నదని, 14 వేల ఉద్యోగావకాశాలు రానున్నాయని సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపిన నేపథ్యంలో ఈ ప్రకటన వచ్చింది. అయితే దీనిపై రాజా మళ్లీ స్పందిస్తూ.. పెట్టుబడుల మాట ముమ్మాటికీ నిజమేనని చెప్పడం గమనార్హం. దాదాపు ఏడాదిపాటు చేసిన కృషికి ఇది ఫలితమని ఆయన అంటున్నారు.తెలంగాణకు గొప్ప మైలురాయి..ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీగా పేరున్న ఫాక్స్‌కాన్.. తెలంగాణలో పెట్టుబడి పెట్టడం ఓ గొప్ప మైలురాయిగా పరిశ్రమ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ఫాక్స్‌కాన్ కస్టమర్లలో గూగుల్, అమెజాన్, హువావే, అలీబాబా గ్రూప్, సిస్కో, డెల్, ఫేస్‌బుక్, సోనీ, మైక్రోసాఫ్ట్, నోకియా తదితర ప్రధాన కంపెనీలున్నాయి. ఇది ప్రస్తుతం భారత్ సహా చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, యూరప్, మలేషియా, అమెరికా తదితర 24 దేశాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. మన దేశంలో తమిళనాడు, కర్నాటక తరువాత తమ పెట్టుబడులకు తెలంగాణను ఎంచుకోవడం విశేషం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ సీమెన్స్, ఏబీబీ, ఎన్ఎక్స్‌బీ సెమీకండక్టర్స్, మోటరోలా మొబిలిటీ, సిలికాన్ ల్యాబ్స్, ఇన్ఫినియన్ టెక్నాలజీస్ తదితర బహుళజాతి కంపెనీలు ప్రస్తుతం తెలంగాణలో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఫాక్స్‌కాన్ మన రాష్ట్రంలో భారీగా విస్తరణ ప్రణాళికలను కూడా రూపొందించింది. ఇంతలోనే మన రాష్ట్రాన్ని కాదని ఇతర రాష్ట్రాలవైపు మొగ్గుచూపడం పరిశ్రమ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. ఫాక్స్‌కాన్ వంటి పెద్ద కంపెనీల పెట్టుబడితో అనేక ఇతర కంపెనీలు రాష్ట్రానికి వచ్చే వీలుంటుందని, అంతేకాకుండా అనేక యాన్సిలర్ యూనిట్లు కూడా ఏర్పాటవుతాయని చెప్తున్నారు. ప్రముఖ కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్తే సహజంగానే ఆ ప్రభావం మన రాష్ట్రంపై ఉంటుందని, కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారని అంటున్నారు.

# తులం రూ. 1,12,750.. ఆల్‌టైమ్ హైకి బంగారం ధర..

ఒక్కరోజే రూ.5,080 పెరుగుదల దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా విజృంభించాయి. మునుపెన్నడూ లేనివిధంగా పరుగులు పెడుతూ సరికొత్త స్థాయిలను అధిరోహించాయి. మంగళవారం గోల్డ్ రేటు తులం రూ.1,12,750 తాకితే.. సిల్వర్ కిలో రూ.1,28,800 పలికింది. ఒక్కరోజే అటు పుత్తడి రూ.5,080, ఇటు వెండి రూ.2,800 పుంజుకున్నాయి. కిలో వెండిరేటూరికార్డుస్థాయికి..రూ.2,800ఎగిసి రూ.1,28,800దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా విజృంభించాయి. మునుపెన్నడూ లేనివిధంగా పరుగులు పెడుతూ సరికొత్త స్థాయిలను అధిరోహించాయి. మంగళవారం గోల్డ్ రేటు తులం రూ.1,12,750 తాకితే.. సిల్వర్ కిలో రూ.1,28,800 పలికింది. ఒక్కరోజే అటు పుత్తడి రూ.5,080, ఇటు వెండి రూ.2,800 పుంజుకున్నాయి. ఫ్యూచర్ మార్కెట్‌లోనూ పసిడి విలువ నయా రికార్డుల్ని సృష్టించింది. మరోవైపు ధరలు ఇలాగే దౌడుతీస్తే త్వరలోనే కిలో వెండి ధర రూ.1.50,000 చేరడం ఖాయమన్న అంచనాలు వినిపిస్తున్నాయి.బంగారం, వెండి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం దేశీయంగా ఆల్‌టైమ్ హై రికార్డుల్ని నెలకొల్పాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు 10 గ్రాములు ఈ ఒక్కరోజే ఏకంగా రూ.5,080 ఎగబాకి తొలిసారి రూ.1,12,750 వద్ద నిలిచింది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ ప్రకటించింది. అలాగే కిలో వెండి ధర రూ.2,800 ఎగిసి మొదటిసారి రూ.1,28,800 వద్ద స్థిరపడింది. దీంతో ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా గోల్డ్, సిల్వర్ రేట్లు భారతీయ మార్కెట్‌లో పుంజుకున్నెట్టైంది.హైదరాబాద్‌లో..హైదరాబాద్‌లోనూ పసిడి, వెండి ధరలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే 24 క్యారెట్ తులం రూ.1,10,290గా నమోదైంది. సోమవారంతో పోల్చితే రూ.1,360 పెరిగింది. ఇక 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) బంగారం రేటు రూ.1,01,100 పలికింది. ఈ ఒక్కరోజే రూ.1,250 ఎగిసింది. కాగా, గత 5 రోజుల్లో 10 గ్రాముల 24 క్యారెట్ ధర రూ.3,430, 22 క్యారెట్ రేటు రూ.3,150 పెరిగినట్టు స్థానికమార్కెట్‌వర్గాలుతెలియంజేశాయి.ఇదీసంగతి..దేశీయ మార్కెట్‌లోబంగారం, వెండి ధరలు ఇంతలా పరుగులుపెట్టడానికి.. ఇన్వెస్టర్ల నుంచి పెద్ద ఎత్తున వ్యక్తమైన డిమాండ్ కూడా కారణమంటూ మార్కెట్‌లో తాజా ట్రేడింగ్ సరళిని నిపుణులు విశ్లేషిస్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్ సైతం కలిసొచ్చిందని



చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు ఆల్‌టైమ్ హై రికార్డును సృష్టించింది. ఒకానొక దశలో తొలిసారి 3,659.27 డాలర్లు పలికింది. చివరకు 3,652.72 డాలర్ల వద్ద నిలిచింది. ఈ ఒక్కరోజే 16.81 డాలర్లు పెరగడం విశేషం. గత వారం అమెరికాలో లేబర్ మార్కెట్ డాటా బలహీనంగా నమోదు కావడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత పెట్టుబడి సాధనమైన గోల్డ్ వైపునకు మళ్లించారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. అలాగే ఆయా దేశాల మధ్య ఉద్రిక్తతలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు సైతం ఇన్వెస్టర్లను పసిడి వైపు చూసేలా చేస్తున్నాయంటున్నారు.ఫ్యూచర్ మార్కెట్‌లో..స్పాట్ మార్కెట్‌తోపాటు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ బంగారం ధరలు కొత్త శిఖరాలను అధిరోహించాయి. దేశీయంగా మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)పై డిసెంబర్ నెల డెలివరీకిగాను తులం రూ.1,10,312 పలికింది. మునుపటితో చూస్తే రూ.723 ఎక్కువ. మరోవైపు అంతర్జాతీయంగా కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో డిసెంబర్ డెలివరీకి మునుపెన్నడూ లేనివిధంగా ఔన్స్ 3,698.02 డాలర్లుగా నమోదైంది. ఇదిలావుంటే రాబోయే రోజుల్లో వెండి ధరలు భారతీయ మార్కెట్‌లో మరింత పెరగవచ్చున్న అంచనాలున్నాయి. వచ్చే ఏడాది కాలంలో కిలో రేటు క్రమేణా పెరిగి రూ.1,50,000కు చేరవచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చెప్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్స్ 50 డాలర్లకు చేరవచ్చున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు




స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసునూఖుం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది.దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో %ఖీూఎఖుస్త్ర% వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వివరించింది.ఎవరికి వర్తిస్తుంది?ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది.ాసు ఎలా కొనాలి?వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన తర్వాత మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది

# ఫైలింగ్ తర్వాత 30 రోజుల్లో వెరిఫై చేయకపోతే మీ ఐటీ రిటర్న్ చెల్లదు..!

మీరు ఆదాయపు పన్ను రిటర్న్దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్ లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్‌హెచ్చరిస్తున్నారు. మీరు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్‌లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.కేవలం ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లో వివరాలు సమర్పించినంత మాత్రాన ప్రక్రియ ముగిసినట్లు కాదని నిపుణులు చెబుతున్నారు. 2025-26 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి ఐటీఆర్ ఫైల్ చేసేందుకు పొడిగించిన గడువు సెప్టెంబర్ 15 తో ముగియనుంది. ఇప్పటికే చాలామంది పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే ఫైలింగ్ తర్వాత అత్యంత కీలకమైన వెరిఫికేషన్ దశను నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.దువులోగా వెరిఫై చేయని రిటర్న్‌లను ఆదాయపన్ను శాఖ ప్రాసెస్ చేయదు. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను రెండు పద్ధతుల్లో వెరిఫై చేయవచ్చు. అందులో మొదటిది సులభమైన ఈ-వెరిఫికేషన్ పద్ధతి. రెండోది ఆఫ్‌లైన్ పద్ధతి. ఆన్‌లైన్‌లో అయితే ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా క్షణాల్లో వెరిఫికేషన్ పూర్తి చేయవచ్చు. ఇది చాలా సులభమైన, వేగవంతమైన పద్ధతి. ఇందుకు ఈ-ఫైలింగ్ పోర్టల్ లోకి లాగిన్ అయి, 'ఈ-వెరిఫై రిటర్న్' ఆప్షన్ ఎంచుకోవాలి. అక్కడ 'ఆధార్ ఓటీపీ'ని సెలెక్ట్ చేసుకుని,




మొబైల్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే సరిపోతుంది.నెట్ బ్యాంకింగ్, డీమ్యాట్ ఖాతా, ఏటీఎంల ద్వారా ఎలక్ట్రానిక్ వెరిఫికేషన్ కోడ్ (%జుఎజ%) జనరేట్ చేసి కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ ఉన్నవారు దాని ద్వారా కూడా వెరిఫై చేసుకోవచ్చు. ఒకవేళ ఆఫ్‌లైన్ పద్ధతిని ఎంచుకుంటే, ఐటీఆర్-వి అకనాలెడ్జ్‌మెంట్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, దానిపై సంతకం చేసి, ఫైల్ చేసిన 30 రోజుల్లోగా బెంగళూరులోని సెంట్రల్ ఎక్కువ సమయం పడుతుంది.ఏదైనా కారణంవల్ల 30 రోజుల గడువులోగా మీరు ఐటీఆర్ వెరిఫికేషన్ పూర్తి చేయలేకపోతే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ-ఫైలింగ్ పోర్టల్‌లోనే 'కండోనేషన్ ఆఫ్ డిలఅని అభ్యర్థన పెట్టుకోవచ్చు. ఆలస్యానికి గల కారణాలను వివరిస్తూ అభ్యర్థన సమర్పిస్తే ఆదాయపు పన్ను శాఖ దాన్ని ఆమోదించే అవకాశం ఉంటుంది. ఐటీ శాఖ ఆమోదం తెలిపితే మీ రిటర్న్ వెరిఫై అయినట్లుగా పరిగణిస్తారు

# అదిరిపోయే యాక్షన్ సీన్లతో 'కాంతార చాప్టర్ 1' కొత్త ట్రైలర్




రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతార చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. అక్టోబర్ 2న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకు రూ. 680 కోట్లకు పైగా వసూళ్లను సాధించి పలు రికార్డులను బద్దలు కొడుతోంది. ఇప్పటికీ అత్యధిక థియేటర్స్‌లో రన్ అవుతున్న ఈ చిత్రం నుంచి కొత్త ట్రైలర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. దీపావళి కానుకగా గురువారం విడుదలైన ఈ కొత్త ట్రైలర్ సినిమాలోని కీలక సన్నివేశాలన్నింటిని చూపించారు. యాక్షన్ సీన్లను హైలెట్ చేస్తూ ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. రిషబ్ శెట్టి స్వీయదర్శకత్వంలో హీరోగా నటించి ఈ చిత్రంలో యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషించాడు. హొంబలే ఫిలింస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించింది.




## 'కె-ర్యాంప్' టీజర్, ట్రైలర్‌తో డీజే మిక్స్

తన సినిమాలను ప్రేక్షకులకు రీచ్ చేసేందుకు సాధ్యమైనంత కొత్తగా ప్రయత్నిస్తుంటారు యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన తన లేటెస్ట్ మూవీ కె-ర్యాంప్‌పై కూడా ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో తన సినిమా 'ఎస్ఆర్ కల్యాణమండపం'కు డీజే మిక్స్ చేసి ఆ కంటెంట్ ను వైరల్ చేశారు. ఇప్పుడు '%ఖ%-ర్యాంప్' టీజర్, ట్రైలర్ తో డీజే మిక్స్ చేసి యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేస్తున్నారు. ఈ డీజే మిక్స్ "%ఖ%-ర్యాంప్" మీద ఒక వైబ్ క్రియేట్ చేస్తోంది. టీజర్, ట్రైలర్ లో పేలిన డైలాగ్స్ అన్నీ ఈ డీజే మిక్స్ లో యాడ్ చేయడం కొత్త ఫీల్ కలిగిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

# విజయ్ దేవరకొండ సూపర్ లైనప్.. 'మనం' దర్శకుడితో రౌడీ హీరో క్రేజీ ప్రాజెక్ట్



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల 'కింగ్‌డమ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో విజయ్ తన కెరీర్‌ను మరింత స్పీడ్ పెంచాడు. ప్రస్తుతం అతను తన కొత్త ప్రాజెక్టులతో బిజీగా దూసుకుపోతున్నాడు. ఇప్పటికే శ్యామ్ సింగ రాయ్ దర్శకుడు రాహుల్ సంక్రిత్యన్‌తో కలిసి ఒక సినిమా చేస్తుండగా..ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత రవి కిరణ్ కోల దర్శకత్వంలో మరో ఆసక్తికరమైన చిత్రంలో నటించబోతున్నాడు. ఈ రెండు సినిమాలు ఇప్పటికే టాలీవుడ్ సర్కిల్స్‌లో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే ఇవి కాకుండా మరో సూపర్ క్రేజీ కాంబినేషన్ గురించి లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది 'మనం', 'గ్యాంగ్ లీడర్', '24' వంటి సూపర్ హిట్ మూవీస్‌తో తన మార్క్ చూపిన స్టార్ డైరెక్టర్ విక్రమ్ కే కుమార్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను విజయ్ దేవరకొండతో చేయబోతున్నట్లు సమాచారం. ఈ కాంబో గురించి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి బజ్ నెలకొంది. విక్రమ్ కే కుమార్ స్టోరీటెల్లింగ్ స్టైల్ ఎమోషనల్ డ్రామా, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ మిక్స్ విజయ్ దేవరకొండ ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో కలిస్తే ఏం మ్యాజిక్ జరుగుతుందో అని ఫ్యాన్స్ ఊహిస్తున్నారు. ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయి కావచ్చని అంచనా వేస్తున్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# హీరోయిన్‌గా చాన్స్ అందుకున్న సంయుక్త!

బింబిసారా, సార్, విరూపాక్ష వంటి సినిమాలతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ సంయుక్త.. ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తుంది. ఇప్పటికే ఈ అమ్మడు చేతిలో అఖండ 2, స్వయం భూ, నారీ నారీ నడుమ మురారి చిత్రాలతో పాటు.. పూరిసేతుపతి ప్రాజెక్టులో కూడా భాగం అయింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ హీరోయిన్ ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని ఓకే చేసినట్లు తెలుస్తుంది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన 'చింతకాయల రవి' సినిమాకు దర్శకత్వం వహించిన యోగి.. ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నట్లు టాక్. ఈయన ఓ లేడి ఓరియెంటెడ్ మూవీని ప్లాన్ చేస్తున్నాడట. దీనికి 'బ్లాక్ గోల్డ్' అనే టైటిల్ అనుకుంటున్నట్లు టాక్. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారని తెలుస్తుండగా.. ఇందులో ప్రధాన పాత్ర కోసం సంయుక్తను ఓకే చేసినట్లు టాక్. అంతే కాకుండా.. దీనికి సంబంధించి ఇప్పటికే 50% షూటింగ్ కంప్లీట్ అయినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. త్వరలో వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.




## బాహుబలి: ది ఎపిక్‌కి సరికొత్త సవాల్.. ఆ రికార్డులని బ్రేక్ చేస్తుందా?

టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ ఇటీవల ఒక మాస్ వైబ్‌గా మారింది. అభిమానులు తమ ఫేవరెట్ హీరోల పాత బ్లాక్‌బస్టర్లను 4%ఖ% టెక్నాలజీతో మళ్లీ థియేటర్లలో చూసి ఆస్వాదిస్తున్నారు. ఈ ట్రెండ్‌లో ఎన్నో సినిమాలు మంచి వసూళ్లను సాధించగా, రీ రిలీజ్‌లకు ప్రత్యేక మార్కెట్ ఉన్నదని నిరూపించాయి. ఇప్పుడు ఈ ఫీల్డ్‌లో ఇండియన్ సినిమా దిశను మార్చిన చిత్రం అడుగుపెడుతోంది. అదే బాహుబలి. అయితే, ఇక్కడ ఓ విషయం గుర్తు పెట్టుకోవాలి. మేకర్స్ పాత ప్రింట్‌ను మళ్లీ విడుదల చేయకుండా కొత్త హంగులతో బాహుబలి: ది ఎపిక్ పేరుతో చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఈ స్పెషల్ వెర్షన్‌లో సినిమాటిక్ అప్‌గ్రేడ్స్‌తో పాటు ఇప్పటివరకు ఎవరూ చూడని కొన్ని కొత్త సన్నివేశాలు (అన్‌సీన్ షాట్స్) కూడా ఉంటాయి. ఈ కొత్త కంటెంట్, ఇప్పటికే వందల సార్లు 'బాహుబలి'ను చూసిన ప్రేక్షకులకు కూడా ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. రీ రిలీజ్ ప్లానింగ్ వెనుక పెద్ద వ్యూహం ఉంది. చిత్రంతో రాజమౌళికి ప్రపంచవ్యాప్తంగా వచ్చిన గుర్తింపును ఈ ప్రాజెక్ట్‌కు బూస్ట్‌గా ఉపయోగించాలనే ప్లాన్ ఉంది. జక్కన్న మేకింగ్ స్టైల్‌ను ఇష్టపడే గ్లోబల్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ, ఓవర్సీస్‌లో భారీ ప్రమోషన్లతో ఈ 'ఎపిక్' వెర్షన్‌ను విడుదల చేయాలని చూస్తున్నారు. రాజమౌళి బ్రాండ్ ఇమేజ్ ఈ రీ రిలీజ్‌కు ప్రధాన అస్సెట్‌గా మారనుంది. రీ రిలీజ్ మార్కెట్‌లో ఇప్పటికే కొన్ని సినిమాలు తమ రికార్డులను సృష్టించాయి. తమిళంలో 'గిల్లి' 4%ఖ% వెర్షన్ 32.50 కోట్లు, తెలుగులో 'ఖలేజా' 10.78 కోట్లు, 'మురారి' 8.90 కోట్లు, 'గబ్బర్ సింగ్' 8.01 కోట్లు వసూళ్లు సాధించాయి. ఇతర రీ రిలీజ్‌లు కూడా కొంత మేర విజయం సాధించాయి. అయితే మధ్య కాలంలో రీ రిలీజ్ సినిమాలకు ముందునున్నంత రెస్పాన్స్ లేదు. ఇప్పటికే 'బాహుబలి'ను థియేటర్స్, టీవీ, ఓటీటీలో ఎన్నోసారి చూసిన అభిమానులు కేవలం పాత సినిమాను మళ్లీ థియేటర్‌లో చూడడానికి రావడం కష్టం. కాబట్టి, మేకర్స్ చెప్తున్న కొత్త కంటెంట్ మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకుంటే సినిమా క్లిక్ అయ్యే అవకాశం ఉంది.

## ఆ ఎక్స్‌పీరియన్స్ మాటల్లో చెప్పలేను

మరాఠీ ముద్దు గుమ్మ రిద్ధి కుమార్.. ప్రస్తుతం 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మోస్ట్ వెయిటెడ్ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 9 రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ రిద్ధి కుమార్ డార్లింగ్ (ప్రభాస్)పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన నేను.. ఇప్పుడు ది రాజాసాబ్‌లో ఆయన పక్కన హీరోయిన్‌గా చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ ప్రాజెక్ట్. ఈ సినిమా ఎక్స్‌పీరియన్స్ నిజంగా ఎంతో అద్భుతంగా ఉంది. టైటిల్‌కు తగిన విధంగా షూటింగ్ సెట్స్‌ను చాలా గ్రాండ్‌గా ఏర్పాటు చేశారు. ఇక డార్లింగ్ గురించి అయితే చెప్పక్కరలేదు. ప్రభాస్ నిజంగా చాలా మంచి వ్యక్తి. ఆయనతో పని చేయడం ఎంతో ఈజీగా ఉంటుంది. ఆయన చాలా స్వీట్. ఎదుటివాళ్లను అర్థం చేసుకునే వ్యక్తి. అవసరమైన చోట సహాయం చేస్తారు.. అలాగే ఎంతో కష్టపడతారు. రాజాసాబ్ సినిమాను కచ్చితంగా మీరు అందరూ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పుకొచ్చింది. కాగా.. ది రాజాసాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్ కూడా హీరోయిన్‌గా నటిస్తుంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332